సత్యం, సమర్థత, విశ్వసనీయత
# సాక్ష్యం
తెలుగు దినపత్రిక
Telangana
హైదరాబాద్
సోమవారం 21 జూలై 2025
Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.
సంపుటి: 16 | సంచిక: 203
పేజీలు: 08 | వెల: రూ.2:00



## మరో విదేశీ టూర్‌కు ప్రధాని మోదీ

జూలై 23 నుండి యూకే, మాల్దీవులలో పర్యటన

ప్రధాని మోదీ విదేశీ పర్యటనలు కొనసాగుతున్నాయి. జూలై 23 నుండి 26 వరకు యూకే, మాల్దీవుల్లో మోదీ పర్యటించనున్నారు. యూకేతో ద్వైపాక్షిక చర్చలు, మాల్దీవుల 60వ సంవత్సర స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో ప్రధాని పాల్గొంటారు. యూకే ప్రధాని కీర్ స్టార్మర్ ఆహ్వానం మేరకు మోదీ జూలై 23 %-% 24 తేదీల్లో ఆ

మిగతా 2 లో..



## రాహుల్ సిప్లిగంజ్‌కు రూ.కోటి నజరానా

తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం

ద
ముఖ తెలుగు సింగర్ రాహుల్ సిప్లిగంజ్‌కు తెలంగాణ ప్రభుత్వం రూ.కోటి నజరానా ప్రకటించింది. 2023 అసెంబ్లీ ఎన్నికల ముందు రాహుల్ సిప్లిగంజ్‌కు రూ.10 లక్షల ఆర్థిక సాయం ప్రకటించిన రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రూ.కోటి ప్రోత్సాహం

మిగతా 2 లో..




# జాతీయ భాష అవసరం లేదు

## హిందీని బలవంతంగా రుద్దుతామంటే ఎలా?

## బీజేపీ ఇష్టం వచ్చినట్లు చేస్తే కుదరదు..

- తెలుగు రాష్ట్రాల్లో స్థానాల పెంపు ఇంకెప్పుడు?
- నియోజకవర్గ పునర్విభజనలో తీవ్ర నష్టం
- దక్షిణాది రాష్ట్రాలకు లభించని ప్రాధాన్యం
- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- టాక్ జర్నలిజం చర్చలో పాల్గొన్న కేటీఆర్

త్తర భారతదేశ ఎంపీల సంఖ్య ఆధారంగా డిసైడయ్యే కేంద్రప్రభుత్వం దక్షిణ భారతదేశ ప్రజల ప్రయోజనాలు, ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేసే అవకాశం ఉండదని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఉత్తరప్రదేశ్ లాంటి ఒక్క రాష్ట్రం కేంద్ర ప్రభుత్వ ఏర్పాటులో కీలకంగా మారడం సమాఖ్య వ్యవస్థకు మంచిది కాదని పేర్కొన్నారు. జైపూర్ లో జరుగుతున్న టాక్ జర్నలిజం 9 వ ఎడిషన్ చర్చ కార్యక్రమంలో పాల్గొన్న కేటీఆర్ మాట్లాడుతూ.. జనాభా నియంత్రణను అద్భుతంగా పాటించిన దక్షిణాది రాష్ట్రాలకు నియోజకవర్గ పునర్విభజనలో తీవ్ర నష్టం జరుగుతుందని అభిప్రాయపడ్డారు. మంద బలం, అధికారం ఉందని జాతీయ భాషగా హిందీని బలవంతంగా రుద్దుతామంటే చూస్తూ ఊరుకునేది లేదన్నారు. ఈ విషయంలో తెలంగాణలోని ప్రధాన రాజకీయ పార్టీలన్నీ ఏకాభిప్రాయంతోనే ఉన్నాయని స్పష్టం చేశారు. కేటీఆర్ మాట్లాడుతూ.. దేశంలో ప్రజాస్వామ్యం ఉందన్న కేటీఆర్, తనకు ఇష్టం వచ్చినట్లు చేస్తానని బిజెపి అనుకుంటే దాని పరిణామాలకు ఆ పార్టీనే బాధ్యత వహించాల్సి ఉంటుంది. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన ఇండియాలో అర్హత కలిగిన ఏ ఒక్క వ్యక్తి కూడా ఓటు హక్కును కోల్పోకూడదు. బిహార్ లో జరుగుతున్న ఎన్నికల ఓటర్ల సవరణ మొదటిసారి కాదు. ఈసారి మాత్రం తీవ్రమైన విమర్శలు వస్తున్నాయి. ఎన్నికల కమిషన్ ఏం చేస్తుంది? బిహార్ లో జరుగుతున్న పరిణామాలపై మాకు చాలా అభ్యంతరాలు ఉన్నాయి. మిగతా రాష్ట్రాలపై ఇది ప్రభావం

మిగతా 2 లో..

## బోనమెత్తిన భాగ్యనగరం

భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు

లాల్‌దర్వాజ సింహవాహిని అమ్మవారి బోనాలు

పట్టువస్త్రాలు సమర్పించిన భట్టి, పొన్నం



హైదరాబాద్ లో బోనాలు కన్నుల పండగగా జరుగుతున్నాయి. ముఖ్యంగా ఓల్డ్ సిటీలోని సింహవాహిని అమ్మవారి ఆలయంలో బోనాల్ని మహిళలంతా భక్తితో జరుపుకున్నారు. ఉదయం నుంచి మహిళలు బోనాలు తలపై పెట్టుకుని ఆలయంకు క్యూలు కట్టారు. హైదరాబాద్ వ్యాప్తంగా ఇదే సిట్యూవేషన్ ఉంది. బోనాలతో వచ్చిన వాళ్లకు ఒక లైన్, నార్మల్గా అమ్మవారి దర్శనాలకు వచ్చేవారికి మరో క్యూలైన్ లను అధికారులు ఏర్పాటు చేశారు. పోలీసులు ట్రాఫిక్ ను డైవర్ట్ చేశారు. షీటీమ్ లు ప్రత్యేకంగా రంగంలోకి దిగి ఆకతాయిలకు చుక్కలు చూపిస్తున్నారు. తల్లిని దర్శించుకుని భక్తులు మొక్కులు చెల్లించుకుంటున్నారు. బోనాలు సమర్పించి సల్లంగా సూడమ్మ అని ప్రార్థిస్తున్నారు. తెల్లవారుజామున కుమ్మరిబోనం సమర్పించడంతో మహంకాళి బోనాలు ప్రారంభమయ్యాయి. ప్రభుత్వం


మిగతా 3 లో..

## నేటి నుండి పార్లమెంట్ వర్షాకాల

# సమావేశాలు

ఆగస్టు 21 వరకు కొనసాగే అవకాశం

8 బిల్లులను సభలో ప్రవేశపెట్టనున్న కేంద్రం



పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు నేటినుండి ప్రారంభం కానున్నాయి. ఆగస్టు 21 వరకు ఈ సమావేశాలు జరగనున్నాయి. ఈ పార్లమెంట్ వర్షాకాల సమావేశాలలో 8 ముఖ్యమైన బిల్లులను కేంద్రం సభలలో ప్రవేశపెట్టనుంది. దాదాపు 21 రోజుల జరగనున్న ఈ సమావేశాలలో పహల్గామ్ ఉగ్రదాడి, ఆ తర్వాత భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సింధూర్' సైనిక చర్యలపై చర్చకు ప్రతిపక్షాలు డిమాండ్ చేసే అవకాశం ఉంది. దీంతో పాటు ఢిల్లీ హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మ ఇంట్లో నోట్ల కట్టల వివాదం సైతం సభలో చర్చకు రానుంది. కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం ఈ పార్లమెంట్ సమావేశాలలో భాగంగా కొత్త ఆదాయపు పన్ను బిల్లును ప్రవేశపెట్టి, ఆమోదింపజేయనున్నారు. ఈ బిల్లు గత సమావేశంలో ప్రవేశపెట్టారు. తరువాత జాయింట్ పార్లమెంటరీ కమిటీకి పంపారు. కేంద్ర ప్రభుత్వం తరపున ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఫిబ్రవరిలో పార్లమెంటుకు కొత్త బిల్లు 1961 ఆదాయపు పన్ను చట్టంలోని సమస్యలను పరిష్కరిస్తుంది అన్నారు. సామాన్యులకు ఈ ట్యాక్స్ బిల్లు అర్థం చేసుకోవడం సులభం కానుందన్నారు. ఈ సమావేశాల్లో బిల్లు ఆమోదం పొందితే ఏప్రిల్ 1, 2026 నుండి కొత్త ఆదాయపు పన్ను చట్టం అమలులోకి వస్తుంది. ప్రస్తుత 'ఆర్థిక సంవత్సరం' , 'అకౌంటింగ్ సంవత్సరం' వ్యవస్థను భర్తీ చేసే టాక్స్ ఇయర్ అనే ప్లాన్ తీసుకొచ్చారు. ఉదాహరణకు, ప్రస్తుత నిబంధనల ప్రకారం 2023-24 ఆర్థిక సంవత్సరంలో ఆర్జించిన ఆదాయంపై 2024-25 సంవత్సరంలో పన్ను చెల్లిస్తారు. కొత్త నిబంధనల ప్రకారం, ఏ సంవత్సరంలో ఆదాయం వస్తుందో, అదే ఏడాది పన్ను కూడా చెల్లించాలి. దాంతో పాటు కొత్త పన్ను బిల్లులో పాత,

మిగతా 3 లో..


## మోదీ మౌనం వీడాల్సిందే

- పహల్గాం దాడి, ట్రంప్ కామెంట్స్‌పై తేల్చండి
- ఇండియా కూటమి 8 తీర్మానాలు

ఇండియా కూటమి కూటమికి చెందిన 24 రాజకీయ పార్టీల నేతలు వర్చువల్ గా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్ నిలిపివేత, ట్రంప్ మధ్యవర్తిత్వం, బిహార్‌లో కొనసాగుతున్న ఓటర్ల ప్రత్యేక పునర్విశ్లేషణ ప్రక్రియ తదితర అంశాలపై పార్లమెంట్‌లో కేంద్రాన్ని నిలదీయాలని నిర్ణయించారు. మీటింగ్ తర్వాత సమావేశానికి

మిగతా 3 లో..

## సౌదీ 'స్లీపింగ్ ప్రిన్స్' మృతి



సౌదీ అరేబియా 'స్లీపింగ్ ప్రిన్స్' అని పిలువబడే ప్రిన్స్ అల్ వలీద్ బిన్ ఖలీద్ బిన్ తలాల్ అల్ సౌద్ మృతిచెందారు. దాదాపు రెండు దశాబ్దాలు కోమాలో ఉన్న ఆయన 36 సంవత్సరాల వయసులో మరణించారు. అల్ వలీద్ బిన్ ఖలీద్ మరణాన్ని ఆయన కుటుంబం ధ్రువీకరించింది.

మిగతా 3 లో..

## వేతన సవరణకు ఉద్యోగుల

# డిమాండ్

మరోసారి పోరాట బాట పట్టనున్న ఆర్టీసీ ఉద్యోగులు

తమ డిమాండ్లు, సమస్యలపై సానుకూలంగా స్పందించినట్టు చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేస్తుండడంతో తెలంగాణ ఆర్టీసీ ఉద్యోగులు మరోసారి పోరాట బాట పట్టనున్నారు. ఈ క్రమంలోనే సంచలన నిర్ణయం తీసుకున్నారు.

మిగతా 2 లో..



## కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్‌పై దాడికి యత్నం




కాంగ్రెస్ నేత, సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ పై కొందరు గుర్తుతెలియని దుండుగులు దాడికి యత్నించారు. మాణికేశ్వర్ నగర్‌లో ఫలహారం బండిని ఆదివారం రాత్రి ఊరేగిస్తుండగా 30 మంది యువకులు ఎమ్మెల్యే శ్రీ గణేష్ కాన్వాయ్‌ని వెంబడించారు. అద్దాలు దించాలంటూ ఎమ్మెల్యే కారును వెంబడించి హంగామా చేశారు. ఎమ్మెల్యే కాన్వాయ్‌ని అడ్డుకుని దాడికి యత్నించారు. తార్నాక లోని ఆర్టీసీ హాస్పటల్ సమీపంలో ఎమ్మెల్యే వాహనంపైకి కొందరు దూసుకువచ్చారు.ఎమ్మెల్యే

మిగతా 3 లో..

## హిందువులు గర్వించేలా ఉత్సవాలు

# నిర్వహిస్తాం

- నిధుల కోసం హిందువులు యాచించాల్సిన దుస్థితా?
- బీజేపీ అధికారంలోకి వస్తే పండుగలకు ప్రత్యేక నిధులు
- కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్



హిందువులు పన్నులు, విద్యుత్ బిల్లులు సకాలంలో చెల్లిస్తూ, ప్రభుత్వ ఖజానాకు ఆదాయాన్ని అందిస్తున్నప్పటికీ, ఆలయాలు మరియు బోనాలు వంటి పండుగల కోసం నిధుల కోసం ప్రతి సంవత్సరం యాచించాల్సిన దుస్థితి ఎందుకని కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ప్రశ్నించారు. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తే, హిందూ పండుగలు మరియు ఆలయాల కోసం ప్రత్యేక నిధులను కేటాయించి, హిందువులు గర్వించేలా ఉత్సవాలు నిర్వహిస్తామని ఆయన హామీ ఇచ్చారు. హిందూ ఉత్సవాలకు ఎలాంటి ఆర్థిక ఇబ్బందులు లేకుండా చూస్తామని బండి సంజయ్ స్పష్టం చేశారు.హైదరాబాద్‌లోని ఓల్డ్ సిటీలో భాగ్యలక్ష్మి ఆలయం వద్ద జరిగిన ఒక కార్యక్రమంలో మాట్లాడుతూ, బండి సంజయ్, గతంలో భయోత్పాతం మరియు

మిగతా 3 లో..

# సంపాదకీయం

## ప్రభుత్వ తప్పలను ఎత్తి చూపాలి

రాజకీయ నాయకుల విమర్శల్లో భాష హద్దు దాటుతోంది. హుందాగా ఉండాల్సిన వారు బజారు భాష మాట్లాడుతున్నారు. విమర్శల కోసం ఏదిపడితే అది మాట్లాడుతున్నారు. ముఖ్యంగా పదేళ్ల అధికారం వెలగబెట్టిన బిఆర్ఎస్ నేతలు, ఐదేళ్ల అధికారం వెలగబెట్టిన వైకాపా నేతలు ఇష్టానుసారంగా విమర్శలు చేస్తున్నారు. పత్రికలు, ఛానళ్ల కూడా వీటిని యదాతథంగా ప్రసారం చేస్తున్నాయి. నాయకుల విమర్శలు చేసే సమయంలో మాట్లాడే భాషపై ఆంక్షలు విధించాలి. లేకుంటే రానురాను అది పరిధి దాటి పోగలదు. మంత్రులుగా చేసిన వారు, ముఖ్యమంత్రులుగా చేసిన వారు సైతం భాషను పరిధి దాటి వినియోగిస్తు న్నారు. సన్నాసి, లుచ్ఛా లఫంగా, ఏం పీకుతావ్, రఫారఫా,సిగ్గులేదు... ఇలా అనేక రకాల పదాలు వాడుతున్నారు. కావాలనే అన్ని పదాలను ఇక్కడ ప్రస్తావించడం లేదు. తెలంగాణలో దాదాపు పదేళ్ల పాలన చేసిన కెసిఆర్ తెలంగాణ ఉద్యమంలో భాషను సాధనంగా చేసుకున్నారు. అధికారంలోకి వచ్చిన తరవాత మార్పు కనిపించింది. మధ్యలో కొంతకాలం మళ్లీ ఎదురుదాడి చేసే సమయంలో దుర్భాషను వాడారు. ఇప్పుడు బిఆర్ఎస్ నేతలు కెటిఆర్, హరీష్ రావులతో పాటు ఇతర నేతలు కూడా హద్దుమీరి మాట్లాడుతున్నారు. ఓ రకంగా చెప్పాలంటే కాంగ్రెస్ నేతలే కొంత సంయమనం పాటిస్తున్నారు. ఎపిలో జనగ్ ఆయన అనుచరులు కూడా ఇలాగే తెగించారు. ఇలాంటి భాష మాట్లాడితే ప్రజలు మెచ్చి అధికారం కట్టబెడతారని వారు భావిస్తున్నట్లుగా ఉంది. తెలంగాణ రాష్ట్రం సాధించుకున్న తర్వాత కల్వకుంట్ల కుటుంబ సభ్యులంతా అధికారం అనుభవించారు. వారి చుట్టాలు, పక్కాలు, కులమైతే చాలన్నట్లుగా పదవులను చేపట్టారు. సంతోష్‌తో పాటు సమీప బంధువులు కూడా మంత్రి పదవుల నుంచి ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అనేక ఉన్నతస్థాయి నామినేటెడ్ పదవులు పొందారు. ఉద్యమం చేసి ప్రాణత్యాగాలు చేసిన 1400 మంది కుటుంబాలను, ఇతరులను ఉద్యమ నాయకుడు కెసిఆర్ గడ్డిపరకల్లా తీసి అవతల పడేశారు. ప్రొపెసర్ కోదండరామ్ లాంటి వారిని కూడా మర్చిపోయారు. జర్నలిస్టులను గంజిలో ఈగల్లాగా విసిరి పడేశారు. ఇప్పుడు అధికారం పోయేసరికి వారికి పిచ్చెక్కినట్లుగా ఉంది. అందుకే ఏడాదిన్నరకే నిత్యం రంకెలు వేస్తున్నారు. కాంగ్రెస్ మొత్తం ఏదో తప్పిదం చేసిందన్న భావనలో ఉచ్చనీచాలు మరచి విమర్శలు చేస్తున్నారు. ముఖ్యంగా కెటిఆర్ వాడుతున్న భాష జుగప్సాకరంగా ఉంది. ప్రత్యేక తెలంగాణ ఆవిర్భవించా క అధికారం చేబూనిన కల్వకుంట్ల కుటుంబం అసలు ప్రజలను మనుషులగా చూడలేదు. తెలంగాణను తమ సొంత జాగీరుగా భావించారు. ఆడిందే ఆటగా పాలన సాగించారు. అధికారంలో ఉండి లక్షలాది మంది ఉద్యమకారుల త్యాగాలను, ఆశయాలను తుంగలో తొక్కారు. అధికారాన్ని అడ్డంపెట్టుకుని తమ సామాజిక వర్గపు వారి సంక్షేమానికే ప్రాధాన్యం ఇచ్చారు. పోలీసులు,ఇతర అవినీతి అధికారుల అండదండలతో ప్రజాధనాన్ని, హైదరాబాద్ చుట్టుపక్కల ఉన్న వేలాది ఎకరాల భూములను కుటుంబ సభ్యులు, సమీప బంధువులు, కుటుంబానికి వత్తాసు పలికిన నాయకులకు పంచిపెట్టడం జరిగింది. కాళేశ్వరం మొదలు అనేక విషయాల్లో జరిగిన అవినీతి చూస్తుంటే ఎంతగా తెగించారా అని అర్థం అవుతోంది. ఎసిబి దాడులు, ఇడి విచారణలు, కొనసాగుతున్న దర్యాప్తులతో కళ్లు చెదిరిపోతున్నాయి. వందలకోట్లు అధికారులే వెనకేసుకుంటే ఇక అసలు నాయకులు ఎంత వెనకేసుకున్నారో ఊహించుకోవచ్చు. అంతెందుకు ఫార్ములా కేసులో డబ్బులు నేరుగా దాటించిన కెటిఆర్ బరితెగించి మాట్లాడుతున్నారు. లొట్టపీసు కేసు అని అంటున్నారు. అంటే ఎంతగా డబ్బు మదం ఉంటే ఇలా మాట్లాడగలరో అర్థం చేసుకోవాలి. ఇలా లొట్టపీసు కేసు..ఏం పీక్కుంటారో పీక్కోండి అని అనడం ఎంతవరకు సబబో చెప్పాలి. ఎపిలో జగన్ కూడా ఇలాగే నా వెంట్రుక కూడా పీకలేరు అని అనడం చూశాం. ఇలా మంత్రులుగా, సిఎంగా చేసిన వ్యక్తులు మాట్లాడాల్సిన భాషేనా అని ప్రజలు నిలదీసే రోజులు తప్పకుండా వస్తాయి. రావాలి కూడా. అనేక ప్రభుత్వ శాఖలలో కుటుంబ సభ్యులు చేసిన అక్రమాలను ఒక్కొక్కటిగా వెలికితీస్తున్న అనేక దర్యాప్తుల విషయాలను సోషల్ మీడియా ప్రజలకు తెలియజేయడం తప్పు ఎలా అవుతుంది.? తాము అధికారంలో ఉన్నప్పుడు ప్రజలపై మీడియా సంస్థలపై ప్రతిపక్షాలపై నిఘా, నియంత్రణ, అణచివేత కొనసాగిన విషయం కేటీఆర్ మర్చి పోయి ఉంటాడు. అందుకే అసహనంతో విమర్శలు చేసే క్రమంలో ఉచ్చనీచాలు మరచి మాట్లాడుతున్నారు. అధికారం ఉన్నప్పుడు తెలంగాణ నీళ్ల పంపిణీ చేసి రాయలసీమను రతనాల సీమను చేస్తామని ప్రకటించారు. ఇప్పుడేమో సిఎం రేవంత్ రెడ్డి బాబుకు నీళ్లు దానం చేశారని విమర్శలు చేస్తున్నారు. మేడిగడ్డమీద చర్చ పెడతామంటారు. సవాళ్లు విసరుతారు. నిజానికి ప్రభుత్వాలు, ప్రతిపక్షాలు ఉన్నవి సవాళ్లు విసరడానికా లేక పాలన సాగించడానికా అన్నది ప్రజలు చర్చించాలి. ఆనాటి ముఖ్యమంత్రి జగన్ రెడ్డిని కాళేశ్వరం ప్రారంభోత్సవానికి పిలవడం చూశాం. ఆయన ప్రమాణస్వీకారానికి అమరావతి వెళ్లి సంబురాలు చేసుకోవడం చూశాం. మంత్రి రోజా ఆహ్వానాన్ని అందుకొని నగరి సందర్శించి ఆతిథ్యం పుచ్చుకోవడం కూడా చూశాం. ఇవన్నీ మరచిపోయిన కెటిఆర్, హరీష్ రావులు ఇప్పుడు ఇష్టానుసరాంగా వ్యంగ్యాలు పలుకుతున్నారు. కేవలం ఒక కుటుంబం అధికారానికి, అక్రమాస్తుల కోసం, అహంకారానికి మాత్రమే తెలంగాణ సాధించామా అన్న బాధ కలుగుతోంది. ఇకనైనా తెలంగాణ ప్రజల భాషను, నిజాయితీ, సంస్కృతి, మంచితనం పాటిస్తే మంచిది. జగన్ కూడా తనతండ్రి వైఎస్ లాగా హుందాగా ఉండడం నేర్చుకోవాలి. భాషను తిట్టడానికి ఉపయోగించరాదు. ఇరుపార్టీల నేతలు హుందాగా ప్రతిపక్ష బాధ్యతలు నెరవేర్చాలి. ప్రభుత్వ తప్పులను ఎత్తి చూపాలి. ప్రజలకు మేలుచేసేలా చర్యలు ఉండాలి. ప్రతిపక్ష పాత్రను క్రమశిక్షణతో,బాధ్యతగా నిర్వహించినప్పుడే ప్రజలు ఆదరిస్తారని గుర్తించి మసలుకుంటే మంచిది.

# వేతన సవరణకు ఉద్యోగుల డిమాండ్

మొదటిపేజీ తరువాయి..

ప్రభుత్వం కొన్నాళ్లలో స్పందించకపోతే త్వరలోనే భారీ ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఈ మేరకు కొన్ని తీర్మానాలు, డిమాండ్లు ప్రభుత్వం ముందు ఉంచారు. టీజీఎస్ ఆర్టీసీ స్టాఫ్, వర్కర్స్ యూనియన్ ఐఎన్టీయూసీ కీలక నిర్ణయాలు తీసుకుంది. ఆర్టీసీ కార్మికుల డిమాండ్లు, సమస్యలు సుదీర్ఘకాలంగా పెండింగ్ ఉండడంతో టీజీఎస్ ఆర్టీసీ స్టాఫ్, వర్కర్స్ యూనియన్ ఐఎన్టీయూసీ నాయకులు చర్చించారు. హైదరాబాద్‌లో ఆదివారం సమావేశమైన నాయకులు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. 'ఆర్టీసీలో కార్మిక సంఘాల అనుమతి, ప్రభుత్వంలో విలీనం, 2021 వేతన సవరణ, విద్యుత్ బస్సుల పథకంలో సవరణ, డ్రైవర్, కండక్టర్ల తో పాటు ఇతరత్ర పోస్టులను ఔట్ సోర్సింగ్ ద్వారా చేస్తున్న నియామకాలను ఆపివేసి అన్ని కేటగిరీలలో రెగ్యులర్ నియామాలు చేపట్టాలి, పనిభారాలు తగ్గించాలి, వేధింపులు ఆపాలి' అని నిర్ణయించారు.ఈ సందర్భంగా టీజీఎస్ ఆర్టీసీ స్టాఫ్, వర్కర్స్ యూనియన్ ఐఎన్టీయూసీ ప్రధాన కార్యదర్శి కె రాజిరెడ్డి మాట్లాడుతూ.. 'కాంగ్రెస్ పార్టీ 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో మేనిఫెస్టోలో పెట్టిన సమస్యలు ప్రభుత్వం వచ్చి 20 నెలలు అవుతున్నా పరిష్కరించలేదు. ఏడాది నుంచి 3,038 పోస్టులకు మంజూరు చేశాం. ఆర్టీసీ చరిత్రలో లేని విధంగా ప్రైవేటు ఏజెన్సీల ద్వారా ఔట్ సోర్సింగ్ పద్ధతిలో డ్రైవర్, కండక్టర్ల నియామకాలు చేపట్టడం వంటివి చేపట్టాలి' అని డిమాండ్ చేశారు.



# జాతీయ భాష అవసరం లేదు




మొదటిపేజీ తరువాయి..

చూపనుంది. రాజకీయ లబ్ధి కోసం ఎన్నికల్లో గెలవడం కోసం ప్రజల మధ్య విభేదాలు , విద్వేషాలు సృష్టించడం చాలా సులభం. వారు, మనము అని ప్రజలను విడగొట్టే రాజకీయ కుట్రలకు అనుగుణంగా బిహార్ పరిణామాలు ఉన్నాయి. ప్రజలు రోడ్ల మీదకు వచ్చి ఆందోళన , నిరసన తెలపనంత మాత్రాన అంతా బాగుందని కాదు. ఓటర్లు రాజకీయ పార్టీలు, వ్యవస్థ మీద చాలా అసంతృప్తిగా ఉన్నారు. నగరాల్లో ఓటింగ్ శాతం చాలా తక్కువగా ఉండడం ఇందుకు ఒక కారణం. ఎన్నికల తరువాత ఫలితాల మీద మాట్లాడటం కంటే ఎన్నికలకు ముందే వాటిపై దృష్టి పెట్టాలి. ఇండియా లాంటి అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంలో ఒక్క వ్యక్తి ఓటు కోల్పోయిన కూడా దానిమీద చర్యలు తీసుకోవాలి. బిహార్లో ఐదు లక్షల మంది ఓట్లు గల్లంతు అంటున్నారు. ఇది ఆందోళన కలిగించే విషయం.గత ఎన్నికల్లో కేవలం 12,500 ఓట్ల తేడాతోనే అక్కడ ఆర్జెడి అధికారాన్ని కోల్పోయింది. భారతీయత మాత్రమే కోట్లాదిమందిని కలిపి ఉంచగలుగుతుంది. ముందు దేశం.. ఆ తర్వాతే ప్రాంతం, మతం, కులం. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ప్రజల సమస్యలను పార్లమెంట్లో మరింత సమర్థవంతంగా వినిపించడానికే రాజ్యాంగంలో నియోజకవర్గాల పునర్విభజన ఉంది. ప్రతి రాష్ట్రానికి ఉన్న జనాభా ఆధారంగా పార్లమెంటులో ఆ రాష్ట్ర నుంచి ప్రాతినిధ్యం ఉండాలని గతంలో పునర్విభజన జరిగేది. అందుకే గతంలో ప్రతి 10 ఏళ్లకు జనగణన, ఆ తర్వాత నియోజకవర్గాల పునర్విభజన జరిగేది. ఉత్తర, దక్షిణ భారతదేశంలో ఆ నలుగురు నాయకులంటే తనకెంతో అభిమానం అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. ఉత్తర భారతదేశంలో ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి అఖిలేష్ యాదవ్, మేఘాలయ ముఖ్యమంత్రి కాన్రాడ్ సంగ్మా , ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్ అంటే నాకు అభిమానం. దక్షిణ భారతదేశం నుంచి శశిధరూర్‌కి మంచి భవిష్యత్తు ఉంది. అయితే కొన్ని రోజుల నుంచి అతని రాజకీయాలు కొంత గందరగోళంగా ఉన్నాయి. అతను కాషాయికరణ చెందుతున్నాడు అని కేటీఆర్ పేర్కొన్నారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ప్రజల తరఫున వారి సమస్యలను పార్లమెంట్‌లో మరింత సమర్థవంతంగా వినిపించడానికే రాజ్యాంగంలో నియోజకవర్గాల పునర్విభజన ఉంది. ప్రతి రాష్ట్రానికి ఉన్న జనసంఖ్య ఆధారంగా పార్లమెంటులో ఆ రాష్ట్ర నుంచి ప్రాతినిధ్యం ఉండాలన్న లక్ష్యంతో గతంలో పునర్విభజన జరిగేది. అందుకే గతంలో ప్రతి 10 సంవత్సరాలకు జనగణన, ఆ తర్వాత నియోజకవర్గాల పునర్విభజన జరిగేది. అయితే జనాభా విపరీతంగా పెరగడం కారణంగా 1971లో రాజ్యాంగ సవరణ చేసి భారత పార్లమెంటు స్థానాలను 543 దగ్గర ఫ్రీజ్ చేశారు. 30 సంవత్సరాల తర్వాత మళ్లీ నియోజకవర్గ పునర్విభజన చేస్తామన్నారు. ఈలోపు ఫ్యామిలీ ప్లానింగ్ అమలు చేయాలని అన్ని రాష్ట్రాలకు భారత ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. దానికి అనుగుణంగా దక్షిణ భారతదేశంలో కుటుంబ నియంత్రణలో పకడ్బందీగా అమలు చేశారు. అందుకే 1948లో 26 శాతంగా ఉన్న సౌత్ ఇండియా పాపులేషన్ 19 శాతానికి తగ్గింది అని కేటీఆర్ గుర్తు చేశారు.కానీ ఉత్తర భారతదేశంలో ఫ్యామిలీ ప్లానింగ్ సరిగా అమలు చేయలేక ఉత్తరప్రదేశ్ లాంటి రాష్ట్రాల్లో 1950 నుంచి ఇప్పటివరకు 239 శాతం జనాభా పెరిగింది. అదే కేరళలో 69 శాతం మాత్రమే జనాభా పెరిగింది. దేశ అభివృద్ధి, సంక్షేమం కోసం ఫ్యామిలీ ప్లానింగ్‌ను అద్భుతంగా అమలుపరిచిన కేరళ లాంటి దక్షిణాది రాష్ట్రాలకు నియోజకవర్గ పునర్విభజనలో తక్కువ సీట్లు కేటాయిస్తామని అనడం అన్యాయం కాదా? ఉత్తరప్రదేశ్ లాంటి ఫ్యామిలీ ప్లానింగ్ సరిగా అమలు చేయని రాష్ట్రాలకు పార్లమెంట్‌లో ప్రాతినిధ్యాన్ని పెంచి దక్షిణాదికి తగ్గిస్తామనడం సమాఖ్య వ్యవస్థకు మంచిది కాదు. నియోజకవర్గాల పునర్విభజనలో జరుగుతున్న అన్యాయంపై తెలంగాణ కాంగ్రెస్‌తో పాటు బీఆర్ఎస్ కూడా ఒకే అభిప్రాయంతో ఉంది. అందుకే మొన్న చెన్నైలో జరిగిన సమావేశంలో ఒకే అభిప్రాయాన్ని మేము వ్యక్తం చేశామని కేటీఆర్ తెలిపారు.ప్రధానమంత్రిని ఉత్తర భారతదేశం నిర్ణయించాల్సి వస్తే.. రేపు ఆ ప్రభుత్వం ఆ ప్రాంతం ప్రయోజనాలకు అనుకూలంగానే నిర్ణయం తీసుకుంటుంది కానీ దక్షిణ భారతదేశం అభిప్రాయాలు పరిగణలోకి తీసుకోలేదు. అయితే నియోజకవర్గాల పునర్విభజనలో దక్షిణాదికి అన్యాయం జరగనివ్వమని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం చెబుతున్న మాటల్ని మేము నమ్మడం లేదు. ఎందుకంటే ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో ఎమ్మెల్యే స్థానాలు పెంచుతామని చెప్పారు. కానీ ఇప్పటివరకు చేయలేదు. కానీ ఎవరు అడగకముందే వారి రాజకీయ ప్రయోజనాల కోసం జమ్ము కాశ్మీర్, అస్సాంలో మాత్రం అసెంబ్లీ సీట్లను పెంచారు. ఎక్కడైతే భారత ప్రభుత్వం హామీ ఇచ్చిందో పార్లమెంట్ సాక్షిగా చట్టం చేసిందో అక్కడ మాత్రం ఎమ్మెల్యే స్థానాలను పెంచలేదు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కేవలం తన రాజకీయ ప్రయోజనాలు, లక్ష్యాలకు అనుగుణంగానే పనిచేస్తుంది. అందుకే మేము పునర్విభజన విషయంలో కేంద్ర ప్రభుత్వాన్ని నమ్మడం లేదు. దేశంలో ప్రజాస్వామ్యం ఉంది మూకస్వామ్యం లేదు. తనకు ఇష్టం వచ్చినట్లు బీజేపీ చేస్తామంటే కుదరదు అని కేటీఆర్ ధ్వజమెత్తారు. బీజేపీకి లాభం ఉంటేనే ఏదైనా పనిచేస్తుంది. పార్టీపరంగా తనకు ఏమి లాభం లేదని ఏమీ చేయదు. కశ్మీర్‌ను రెండు రాష్ట్రాలుగా ఎవరైనా మార్చాలని అడిగారా? ఎందుకు మార్చారు. రాజకీయ ప్రయోజనం కోసం కాదా? మోదీ సర్కారు భారత దేశ సమాఖ్య స్ఫూర్తికి గండికొడుతున్నారు. ప్రధాని మోదీ బిగ్ బ్రదర్‌గా ఉండాలి. బిగ్‌బాస్‌లాగా చిన్న రాష్ట్రాలను, దక్షిణాది రాష్ట్రాలపై ఆధిపత్యం చెలాయించకూడదు. 2014-23 వరకు మోదీకి పూర్తిగా ఎప్పుడూ మద్దతు ఇవ్వలేదు. అంశాలవారీగా మద్దతు ఇచ్చాము. సమాఖ్య దేశంలో రాష్ట్రాలు, దేశం కలిసి వెళ్లాలన్నదే తమ అభిమతం. ఎంఎన్ఎంఈ కంపెనీలు హైదరాబాద్‌లో పెట్టండి. అక్కడ మంచి వనరులు ఉన్నాయి.' కేటీఆర్ తెలిపారు. హిందీని బలవంతంగా దక్షిణాదిపై ఎందుకు రద్దుతున్నారు. భారతదేశం అంటేనే భిన్నత్వంలో ఏకత్వం అలాంటి దేశంలో హిందీ భాష అందరూ నేర్చుకోవాల్సిందేనని చెప్పడం తగదు. హిందీ ప్రమోషన్ కోసం కేంద్రం రూ. కోట్లు కేటాయిస్తున్నది. తెలుగు కోసం ఎందుకు నిధులు ఇస్తలేరు? దేశంలో 22 అధికార భాషలు ఉన్నాయి. సంస్కృతి, స్థానిక ఉనికికి ప్రతీకలుగా భాషలు ఉంటాయి. తమిళనాడు, మహారాష్ట్ర, కర్ణాటక, తెలంగాణ హిందీని బలవంతంగా రుద్దడాన్ని వ్యతిరేకిస్తున్నాయి. రాజ్‌ఠాక్రే కూడా మరాఠీని బలవంతంగా రుద్దవద్దు. తెలుగు, తమిళనాడు.. ఎక్కడా బలవంతంగా రద్దుతున్నారు? దేశానికి రాజ్య భాష ఎందుకు? స్వాతంత్ర్యం ఇచ్చి ఇన్నేండ్లయింది. ఇప్పటికీ అందరూ బాగానే ఉన్నారు. ఇప్పుడు కొత్త హిందీ అనేది అందరిపై ఎందుకు బలవంతంగా రుద్దాలి?' అని కేటీఆర్ ప్రశ్నించారు.

# ఆర్థికాభివృద్ధిలో మీరూ భాగస్వాములు కండి

ది ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా అన్నది భారతదేశ మేధోశక్తికి వెన్నెముక లాంటిదని.. ఐసిఎఐ స్థాపించి 76 సంవత్సరాలు నిండినా ఆ సంస్థ ఇప్పటికీ యవ్వనంగానే ఉందని రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి లోకేష్ అన్నారు. ఈ సంస్థ భారతదేశంలో అతిపెద్ద సంస్థగా మాత్రమే కాదు, ప్రపంచంలోనే అతిపెద్ద అకౌంటింగ్ పవర్‌హౌస్‌గా ఉందన్నారు. గుంటూరు బండ్లమూడి గార్డెన్స్ లో ఐసిఎఐ గుంటూరు చాప్టర్ ఆధ్వర్యాన స్ఫూర్తి పేరుతో నిర్వహించిన మెగా సిఏ విద్యార్థుల సమావేశానికి లోకేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... ఐసిఎఐ ప్రపంచంలోనే అత్యంత గౌరవనీయమైన, విశ్వసనీయ సంస్థగా గుర్తింపు పొందిందన్నారు. ప్రపంచంలో ఫోరెన్సిక్ అకౌంటింగ్ ప్రమాణాలతో పనిచేస్తున్న మొట్టమొదటి సంస్థ ఇదని.. ఐసిఎఐ ద్వారా 10లక్షలమందికి పైగా చార్టర్డ్ అకౌంటింగ్ విద్యను అభ్యసిస్తుండగా, ప్రతిఏటా 2లక్షలమంది పరీక్షలు రాస్తున్నారన్నారు. 4.07 లక్షల మంది సభ్యులు, 54 విదేశీ చాప్టర్లు కలిగిన అతిపెద్ద సంస్థ ఐసిఎఐ. వ్యాపారం ఎక్కడ ఉంటే భారత్ అక్కడ ఉంటుందని.. భారత్ ఎక్కడ ఉంటే అక్కడ ఐసిఎఐ ఉంటుందని లోకేష్ అన్నారు. తాను చార్టర్డ్ అకౌంటెంట్ కాకపోయినా స్టాన్‌ఫోర్డ్ ఎంబీఏ గ్రాడ్యుయేట్‌గా సిఎ ప్రాధాన్యత తెలుసన్నారు. సౌత్ ఆసియా లోనే మొట్టమొదటి క్వాంటమ్ కంప్యూటర్ జనవరిలో అమరావతిలో ఆవిష్కృతం కాబోతోంది. గతంలో జన్మభూమి, స్వయం సహాయక సంఘాలు, ఇ-గవర్నెన్స్, ఐటీ- హబ్‌లతో రాష్ట్ర చిత్రపటాన్ని మార్చేసిన చంద్రబాబునాయుడు... ఇప్పుడు క్వాంటమ్ వ్యాలీతో ఎపి రూపురేఖలు మార్చబోతున్నారు. మేం మార్పుకోసం వేచిచూడకుండా ఇక్కడ నుంచే మార్పునకు శ్రీకారం చుడుతున్నాం. పెట్టుబడుల కోసం పొరుగు రాష్ట్రాలతో పోటీపడుతున్నాం. అభివృద్ధి కోసం పోటీపడ తామే తప్ప.... రాజకీయ ఘర్షణ మా అభిమతం కాదు. అభివృద్ధి వికేంద్రీకరణ విధానంతో ముందుకు వెళ్తున్నాం. కర్నూలులో డ్రోన్ సిటీ-, కడపలో స్టీల్ ఏ÷-లాంట్, విశాఖలో ఏ ఎన్ ఎస్ ఆర్, సత్వ జిసిసితో పాటు- ఆర్సెలర్ మిట్టల్ స్టీల్ ప్లాంటు- రాబోతున్నాయి. నేను విజనరీ లీడర్ చంద్రబాబు గారినుంచి స్ఫూర్తి పొందాను. ఆయన 75ఏళ్ల



వయసులో 25 ఏళ్ల యువకుడిలా పనిచేస్తున్నారు. మాన్యుఫాక్చరింగ్, ఎనర్జీ, ఐటి, ఫార్మా... అన్ని రంగాల్లో ఏపీని నెం.1 గా నిలపాలన్నదే మా లక్ష్యం. రాబోయే మూడేళ్లలో ఏపీ మోడల్ ఎడ్యుకేషన్ తెచ్చేందుకు అవిశ్రాంతంగా కృషి చేస్తున్నా. యువత రాజకీయాల్లోకి రావాలి, తెలుగుదేశం పార్టీ యువత, విద్యావంతులను ప్రోత్సహిస్తుంది. మహిళా సాధికారిత ద్వారానే సమాజాభివృద్ధి సాధ్యం. మార్పు మన ఇంటి నుంచే ప్రారంభం కావాలి. 1992లో చంద్రబాబు గారు ప్రారంభించిన హెరిటేజ్ ను నా తల్లి భువనేశ్వరి, భార్య బ్రహ్మణి సమర్థవంతంగా నిర్మిస్తున్నారు. నేటి ప్రపంచంలో, ఐక్యూ మంచిది, ఈక్యూ మంచిది. కానీ టిక్యూ కూడా తప్పనిసరి. పదునుగా, నైతికంగా, తాజాగా ఉండండి. మీరే మా పెట్టుబడి. లక్ష్యసాధనపై దృష్టి కేంద్రీకరించి, ఆచరణాత్మకంగా, సానుకూలంగా ఉండండి. మీరు ఎంచుకున్న ప్రయాణం కష్టమైందే కానీ మీకు బంగారు భవిష్యత్తు ఉంటుంది. సీనియర్లు, మెంటర్లు, మెరుగైన ఎకోసిస్టమ్ ద్వారా మెళుకువలు నేర్చుకోండి. మీ తల్లిదండ్రులు మిమ్మల్ని నమ్ముతారు, మేము మిమ్మల్ని నమ్ముతాము. సిఎ ఉత్తీర్ణత సాధించడం కేవలం ఒక మైలురాయి కాదు, ఇది మీ జీవితానికి మణిహారం లాంటిది. నిద్రపోతున్న వారిని మేల్కొల్పండి, దేశాన్ని మేల్కొల్పండి అన్నది ఐసిఎఐ నినాదం. భారతదేశ ఆర్థికవ్యవస్థకు మీరే గుండెకాయ. సిఎలు పాలనా వ్యవస్థలోకి వస్తే అవినీతిని రూపుమాపడం సులభతరమవుతుంది. మనమంతా కలసి భారతదేశాన్ని, ఆంధ్రప్రదేశ్ ను ప్రగతిపథం వైపు నడిపిద్దాం. భవిష్యత్తు మీది, లక్ష్యం మాది, ప్రభుత్వం మీతో ఉంటుంది. ఆంధ్రప్రదేశ్ ఆర్థికాభివృద్ధికి అవసరమైన విధానాల రూపకల్పనలో సిఎలు భాగస్వాములు కావాలని మంత్రి నారా లోకేష్ పిలుపునిచ్చారు. ఇది కేవలం ఒక కోర్సు కాదు, నిబద్ధత కూడుకున్న విద్య అన్నారు. మా కుటుంబ వ్యాపారాల్లో సిఏల కష్టాన్ని నేను ప్రత్యక్షంగా చూశాను. వ్యాపారాల్లో స్పష్టత లోపించినపుడు మేము సిఏ వైపే చూస్తాము. పాలనా వ్యవస్థలో బడ్జెట్ ఆమోదం ఉన్న ప్రతి ప్రభుత్వ ఫైల్‌కు ఆడిటర్ల ఆమోద ముద్ర అవసరం. వ్యవస్థపై నమ్మకం కోసం మేము చార్టర్డ్ అకౌంటెంట్‌పై ఆధారపడతాం. సీఏలు కేవలం సంఖ్యా విశ్లేషకులు మాత్రమే కాదు, వారు ఆర్థిక వృద్ధి చోదకులు. వారు వ్యాపారాలకు మూలధనాన్ని సేకరించడానికి, ఉద్యోగాలను సృష్టించడానికి సహాయం చేస్తారు. సేకరించిన ప్రతి రూపాయి, సృష్టించ బడిన ప్రతి ఉద్యోగం కథలో సీఏ పాత్ర ఉంటుంది. మా ప్రభుత్వం సీఏల ఇన్‌పుట్‌లకు విలువ ఇస్తుంది, పాలనా నిర్ణయాలలో మేము సీఏలను సంప్రదిస్తాము. మీరు బ్యాలెన్స్ షీట్‌లను మాత్రమే ధృవీకరించరు, రాష్ట్ర ఆర్థిక వెన్నెముకను తయారు చేస్తారు. న్యూ ఏజ్ సీఏ అనేది కాలిక్యులేటర్ కంటే ఎక్కువ. నేటి సీఏలు అధునాతన సాంకేతిక పరిజ్ఞానం, ప్రపంచవ్యాప్తంగా అవగాహన, ఎఐ ఆధారిత కమ్యూనికేషన్, నైతికత కలిగి ఉండాలని సూచించారు. భారతదేశ చార్టర్డ్ అకౌంటెంట్స్ ఫ్యాక్టరీ గుంటూరు నగరం అని, ఆశ్చర్యకరంగా గుంటూరు సిటీ- వైద్యులు, ఇంజనీర్లకంటే ఎక్కువగా సిఎలను తయారుచేస్తోంది. డాక్టర్లు, ఇంజనీర్లకంటే సిఎ చదువుతున్న 10వేలమంది విద్యార్థుల సంఖ్య ఎక్కువ. అత్యుత్తమ ప్రతిభ, అధిక ఉత్తీర్ణత శాతంతో సమున్నత లక్ష్యాలు కలిగిన చార్టర్డ్ అకౌం-టెం-ట్లు- గుంటూరుకే సొంతం. గుంటూరు నుండి గల్ఫ్, అమెరికా, ఆస్ట్రేలియా వరకు విస్తరించిన తెలుగు ఈఆలు భారతదేశం గర్వపడేలా ప్రతిభను చాటు-తున్నారు. సిఎ వృత్తిలో ప్రవేశించడం కష్టం, విస్మరించడం అసాధ్యం. సిఎ కోర్సు కష్టతరమైనది అయినప్పటికీ యువతను ఉన్నత శిఖరాల్లో నిలబెడుతుంది. వజ్రాన్ని తయారుచేయడం ఎంతకష్టమో సిఎ డిగ్రీ సాధించడం కూడా అంతే కష్టం అన్నారు. సిఎ వృత్తిపన్నులు, చట్టం, బ్యాంకింగ్, పెట్టుబడులు, సాంకేతికత, విధానం వంటి రంగాల్లో విస్తరించి ఉంది. ప్రతి బ్యాలెన్స్ షీట్ వెనుక ఒక టాలెంట్ బ్రెయిన్ ఉంటుందన్నారు. గతంలో 10 నుంచి 12శాతం వరకు వృద్ధి రేటు సాధించిన మనం, నిర్ణీత లక్ష్యాన్ని చేరుకోవడానికి భవిష్యత్తులో 15శాతం వరకు వృద్ధిరేటు- సాధించాల్సి ఉంటుంది. ఈ మహోన్నత లక్ష్యసాధనలో చార్టర్డ్ అకౌంటెంట్లు- కీలకపాత్ర వహించాల్సి ఉందన్నారు. ఈ సమావేశంలో గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గల్లా మాధవి, ఐసిఎఐ వైస్ ప్రెసిడెంట్ డి.ప్రసన్నకుమార్, సదరన్ ఇండియా రీజనల్ కౌన్సిల్ వైస్ చైర్మన్ ముప్పాళ్ల సుబ్బారావు, గుంటూరు బ్రాంచి చైర్మన్ ఎన్.రాజశేఖర్, సదరన్ ఇండియా చార్టర్డ్ అకౌంటెంట్స్ స్టూడెంట్స్ అసోసియేషన్ గుంటూరు బ్రాంచ్ చైర్మన్ చింతా రఘునందన్, వైస్ చైర్మన్ బి.ఝాన్సీ లక్ష్మి, కార్యదర్శి వనిమిరెడ్డి వి. నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# మరో విదేశీ టూర్‌కు ప్రధాని మోదీ

మొదటిపేజీ తరువాయి..

దేశంలో పర్యటిస్తారు. బ్రిటన్‌లో ప్రధాని పర్యటించడం ఇది నాలుగవ సారి. రెండు దేశాల ద్వైపాక్షిక సంబంధాలపై ఇరు దేశాల ప్రధానులు చర్చలు జరుపుతారు. ప్రాంతీయ ప్రపంచ



ప్రాముఖ్యత కలిగిన అంశాలపై చర్చలు జరపనున్నారు. యూకే పర్యటన సందర్భంగా కింగ్ చార్లెస్ %XXX% ను కూడా ప్రధాని కలుస్తారు. భారత్ %-% యూకే రెండు దేశాలు వాణిజ్యం ఆర్థిక వ్యవస్థ, సాంకేతికత, నూతన ఆవిష్కరణ, రక్షణ, భద్రత, వాతావరణం, ఆరోగ్యం, విద్య ,ప్రజా సంబంధాలపై ప్రత్యేక దృష్టి సారించి సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యం పురోగతిని సమీక్షించనున్నాయి. జూలై 26న జరిగే మాల్దీవుల 60వ స్వాతంత్ర్య వార్షికోత్సవానికి తమ 'గౌరవ అతిథి'గా ద్వీప దేశాన్ని సందర్శించాలని ఆ దేశ అధ్యక్షుడు డాక్టర్ మొహమ్మద్ ముయిజు, ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ఆహ్వానించారు. జూలై 25 %-% 26 తేదీల్లో ప్రధాని మాల్దీవులను సందర్శిస్తారు. ద్వీప దేశంలో మోదీ పర్యటించడం మూడో సారి. సమగ్ర ఆర్థిక, సముద్ర భద్రతా భాగస్వామ్యం కోసం భారతదేశం-మాల్దీవులు ఉమ్మడి ప్రణాళిక అమలు పురోగతిపై చర్చిస్తారు. ఈ మిషన్‌ను అక్టోబర్ 2024లో అధ్యక్షుడు ముయిజు భారత పర్యటన సందర్భంగా చేపట్టారు. ఇది భారత్ %-% మాల్దీవుల మధ్య ఉన్న అనుబంధాన్ని ప్రతిబింబిస్తుంది. భారతదేశం యొక్క 'నైబర్‌హుడ్ ఫస్ట్' విధానంలో మాల్దీవులు ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంది. ఈ పర్యటన ద్వైపాక్షిక సంబంధాన్ని మరింతగా పెంచుకోవడానికి, బలోపేతం చేయడానికి అవకాశాన్ని అందిస్తుంది.ప్రధాని మోదీ రెండు దేశాల పర్యటన ఖరారైన నేపథ్యంలో ప్రధాని విదేశీ పర్యటనను కాంగ్రెస్ విమర్శలు గుప్పించింది. పార్లమెంటు సమావేశాలు జరిగే సమయంలో విదేశాలకు వెళ్లడం ఏంటని ప్రతిపక్షాలు మండిపడుతున్నాయి. ప్రజా సమస్యలు, ప్రతిపక్షాలు లేవనెత్తే అంశాలకు భయపడి మోదీ విదేశాకు వెళ్తున్నారని ఎద్దేవా చేస్తున్నారు. పహల్గామ్ ఉగ్రదాడి, ఆపరేషన్ సింధూర్, ట్రంప్ వ్యాఖ్యలు, దేశ భద్రత, విదేశాంగ విధానం గురించి పార్లమెంట్ వేదికగా ప్రధాని మోదీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేస్తున్న తరుణంలో మోదీ విదేశీ పర్యటన చర్చనీయాంశంగా మారింది.

# రాహుల్ సిప్లిగంజ్‌కు రూ.కోటి నజరానా

మొదటిపేజీ తరువాయి..

అందజేస్తామని హామీ ఇచ్చారు. గతంలో ఇచ్చిన మాట ప్రకారం పాతబస్తీ బోనాల సందర్భంగా తాజాగా రూ.కోటి ప్రోత్సాహకాన్ని ప్రకటించారు. రాహుల్ సిప్లిగంజ్ స్వయం కృషితో ఉన్నత స్థాయికి చేరుకున్నారని, యువతకు ఆదర్శమని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.ఇటీవల హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించిన గద్దర్ అవార్డుల ప్రదానోత్సవ వేడుకలో సీఎం రేవంత్ రెడ్డి రాహుల్ సిప్లిగంజ్‌కు సాయం చేయాలని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను కోరారు. 'హైదరాబాద్ పాతబస్తీ పిల్లోడు రాహుల్ సిప్లిగంజ్ అద్భుతంగా పాడి ఆస్కార్ అవార్డ్ పొందే వరకు వెళ్లాడు. అతడికి గద్దర్ పురస్కారం దక్కలేదని, ప్రతిభకు తగ్గట్లుగా అవార్డుగానీ, మరో ప్రోత్సాహకంగానీ ఇవ్వాలని దీనిపై రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకోవాలని ఆర్థిక మంత్రి భట్టిగారిని కోరుతున్నాను' అని విజ్ఞప్తి చేశారు. దానికి భట్టి విక్రమార్క అక్కడే సానుకూలంగా స్పందించారు. తాజాగా తెలంగాణ రాష్ట్ర పండుగ బోనాల సందర్భంగా రాహుల్‌కు నజరానా ప్రకటించారు.నాటు నాటు, బొమ్మోలే ఉన్నదిరా పోరి, కాలేజ్ బుల్లోడా, రంగా రంగా రంగస్థలానా వంటి సినిమా పాటలు, 'ఓ నా రాహులా', బోనాలు, వినాయక చవితి తదితర ప్రైవేటు ఆల్బమ్స్‌తో రాహుల్ ఆడియన్స్‌ను అలరించారు. సీనియర్ దర్శకులు కృష్ణవంశీ డైరెక్షన్‌లో వచ్చిన రంగమార్తాండ సినిమాతో నటుడిగానూ ఆకట్టుకున్నారు. నాగచైతన్య హీరోగా నటించిన జోష్ సినిమాలో కాలేజీ బుల్లోడా పాటతో సినిమాల్లోనూ పాడటం మొదలుపెట్టాడు రాహుల్ సిప్లిగంజ్. జూనియర్ ఎన్టీఆర్ దమ్ములో వాస్తు బాగుందే, టైటిల్ సాంగ్, రాజమౌళి డైరెక్షన్‌లోని ఈగలో ఈగ ఈగ ఈగ, రామ్‌చరణ్ రచ్చలో సింగరేణి ఉంది బొగ్గే పండింది, రానా దగ్గుబాటి కృష్ణం వందే జగద్గురుమ్‌లో బళ్లారి బావ, షిర్డీ సాయిలో వస్తున్నా బాబా, నితిన్ నటించిన ఛల్ మోహన రంగాలో పెద్ద పులి, నా పేరు సూర్య ఇరగ ఇరగ, పడి పడి లేచే మనసులో ఉరికే చెలి చిలకా, మహేశ్ బాబు మహర్షిలో పాల పిట్టా, అగ్ర దర్శకుడు పూరి జగన్నాథ్ ఇస్మార్ట్ శంకర్‌లో బోనాలు, నటి ఐశ్వర్య రాజేశ్ కౌసల్యాకృష్ణమూర్తిలో రాకాసి గడుసు పిల్లా, త్రివిక్రమ్ దర్శకత్వంలోని అల వైకుంఠపురములోలో ఓమైగాడ్ డాడీ వంటి పాటలు ఉన్నత స్థానానికి వెళ్లేలా చేశాయి.

## సౌదీ 'స్లీపింగ్ ప్రిన్స్' మృతి

మొదటిపేజీ తరువాయి..

"అల్లాహ్ ఆజ్ఞ.. తీవ్ర విచారం, దుఃఖంతో నిండిన హృదయాలతో మేము మా ప్రియమైన కుమారుడు ప్రిన్స్ అల్-వలీద్ బిన్ ఖలీద్ బిన్ తలాల్ బిన్



అబ్దులాజీజ్ అల్ సౌద్ ఈరోజు మరణించాడని తెలియజేస్తున్నాం. అతనిని అల్లాహ్ కరుణించుగాక" అని అతని తండ్రి ప్రిన్స్ ఖలీద్ బిన్ తలాల్ బిన్ అబ్దులాజీజ్ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. రియాద్‌లోని ఇమామ్ తుర్కి బిన్ అబ్దుల్లా మసీదులో అసర్ ప్రార్థన తర్వాత ఆదివారం అంత్యక్రియల ప్రార్థనలు జరగనున్నాయని కుటుంబం ప్రకటించింది. కాగా, లండన్‌లో జరిగిన ఓ కారు ప్రమాదం తరువాత ప్రిన్స్ అల్-వలీద్ బిన్ ఖలీద్ 2005లో 15 సంవత్సరాల వయసులోనే కోమాలోకి వెళ్లారు. ఆయనను రియాద్‌లోని కింగ్ అబ్దులాజీజ్ మెడికల్ సిటీలో చేర్చారు. దాదాపు 20 ఏళ్లుగా వెంటిలేటర్‌పైనే ఉన్నారు.

## మోదీ మౌనం వీడాల్సిందే


మొదటిపేజీ తరువాయి..

సంబంధించిన వివరాలను కాంగ్రెస్ నేత ప్రమోద్ తివారీ మీడియాకు వెల్లడించారు. మోదీ ప్రభుత్వం దేశ ప్రయోజనాలను విస్మరిస్తున్న తీరుకు వ్యతిరేకంగా తాము ఐక్యంగా, ప్రజాస్వామ్య పద్ధతిలో సమస్యలను లేవనెత్తుతామని తివారి స్పష్టం చేసారు. పార్లమెంట్ సజావుగా జరగాలని, తమ ప్రశ్నలకు మోదీ ప్రభుత్వం సమాధానం చెప్పాలని తాము కోరుకుంటున్నట్లు చెప్పారు. ఈ సమావేశంలో దేశంలో సామాజిక, రాజకీయ అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా పార్లమెంట్ సమావేశాల్లో లేవనెత్తాల్సిన 8 ప్రధాన అంశాలపై తీర్మానం చేశారు. పహల్గాంలో ఉగ్రదాడికి పాల్పడిన ముష్కరులను మూడు నెలలుగా దాటినా పట్టుకోలేకపోవడంపై ఇండియా కూటమి నేతలు తీవ్రస్థాయిలో స్పందించారు. జాతీయ భద్రతపై ఆందోళన వ్యక్తం చేశారు. భద్రత విషయంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని అభిప్రాయపడ్డారు. అలాగే, పాక్-ఇండియా మధ్య కాల్పుల విరమణకు తానే మధ్యవర్తిగా వ్యవహరించానని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 24 సార్లు ప్రకటించాడాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రధాని మోదీ మాత్రం ఒక్కసారి కూడా స్పందించకపోవడాన్ని ఇండియా కూటమి నేతలు సిగ్గుచేటుగా అభివర్ణించారు. బిహార్‌లో ఎస్ఐఆర్ పేరిట లక్షలాదిగా ఓటర్ల పేర్లు తొలగించడం కేంద్రం దుశ్చర్యగా విమర్శలు గుప్పించారు. ప్రజాస్వామ్యాన్ని నాశనం చేసే కుట్రగా దీన్ని పేర్కొన్నారు. ఇదొక అప్రకటిత ఎమర్జెన్సీగా అభివర్ణించారు. చైనా, పాకిస్థాన్, గాజా వంటి కీలక అంతర్జాతీయ అంశాల్లో భారత ప్రభుత్వం మౌనంగా ఉండటం విదేశాంగ పరంగా పరాజయమేనని కూటమి అభిప్రాయపడింది. ఈ అంశాలపై పార్లమెంట్‌లో చర్చలు జరిగితే ప్రధాని నేరుగా హాజరై సమాధానం చెప్పాలని ఇండియా కూటమి నేతలు డిమాండ్ చేశారు.

## నేటి నుండి పార్లమెంట్ వర్షాకాల
# సమావేశాలు

మొదటిపేజీ తరువాయి..

సంబంధం లేని నిబంధనలు, 'ఫ్రింజ్ బెనిఫిట్ టాక్స్'కి సంబంధించిన భాగాలను తొలగించాలని ప్రతిపాదనలున్నాయి. ఆదాయపు పన్ను చట్టం 1961లో రూపొందించారు. 1962లో అమలులోకి వచ్చింది. చాలా సవరణలు, మార్పులు చేర్పుల తర్వాత ఎవరికి అర్థం కానట్లుగా మారింది. కొత్త ట్యాక్స్ బిల్లు పన్నులను సరళీకృతం చేయడానికి దోహదం చేస్తుందని కేంద్రం చెబుతోంది. ఈ సమావేశంలో ట్యాక్స్ బిల్లుతో పాటు నేషనల్ యాంటీ-డోపింగ్ సవరణ బిల్లు, నేషనల్ స్పోర్ట్స్ గవర్నెన్స్ బిల్లు, మైన్స్ అండ్ మినరల్స్ (ఖనిజాలు మరియు గనులు) సవరణ బిల్లు ఉన్నాయి. 'ఇండియన్ పోర్ట్స్ బిల్లు' (భారతీయ ఓడరేవుల బిల్లు)తో సహా మొత్తం 8 పెండింగ్ బిల్లులను ఆమోదించడానికి కేంద్రం ప్రయత్నాలు చేపట్టింది. దాదాపు ఒక నెల రోజులపాటు 21 రోజులు సెషన్స్ జరగనున్నాయి. ఒడిశాలో శాంతిభద్రతలను కాపాడడంలో బీజేపీ సర్కార్ పూర్తిగా విఫలమైందని బీజేడీ ఎంపీ సస్మిత్ పాత్రా వ్యాఖ్యానించారు. శాంతి భద్రతలను పరిరక్షణలో ఒడిశా సర్కార్ నిస్సహాయంగా ఉ ఒడిపోయిందన్నారు. "ఒడిశాలో బీజేపీ సర్కార్ శాంతిభద్రతలను పూర్తిగా దెబ్బతీస్తున్నట్లు కనిపిస్తోంది. రాష్ట్రంలో మహిళలు, బాలికలపై నేరాలు రోజురోజుకూ పెరుగిపోతున్నాయి. బాలేశ్వర్ జిల్లాలో ఇటీవల విద్యార్థిని ఆత్మాహుతి చేసుకున్న సంఘటన యావత్ దేశాన్ని కదిలించింది. బాధితురాలు బీజేపీని ఎంపీ, స్థానిక అధికారులను సంప్రదించింది. ఒడిశా ముఖ్యమంత్రి, ఉన్నత విద్యా మంత్రికి ట్వీట్ చేసింది. అందరూ ఆమెకు వెన్నుపోటు పొడిచారు. ఆమె ఒక స్టూడెంట్, ఏబీవీపీలో చురుకైన సభ్యురాలు. అలాగే పూరీ జిల్లాలో 15 ఏళ్ల బాలికకు దుండగులు నిప్పంటించారు. దాదాపు 20 రోజుల క్రితం భువనేశ్వర్ మున్సిపల్ కార్పొరేషన్ అదనపు కమిషనర్ ను ఐదుగురు కొట్టారు. ఈ ఘటనలను చూస్తే ఒడిశాలో బీజేపీ ఆరాచక, చట్టవిరుద్ధ పాలన నడుస్తుందో తెలుస్తుంది. పూరి రథయాత్ర సమయంలో జరిగిన తొక్కిసలాట, అనేక అంశాలను పార్లమెంట్‌లో లేవనెత్తుతాం" అని సస్మిత్ పాత్రా తెలిపారు. భారత విదేశాంగ విధానం విఫలమైందన్నారు ఎస్పీ నాయకుడు రామ్ గోపాల్ యాదవ్. అందుకే ఆపరేషన్ సిందూర్ విషయంలో భారత్‌కు ఏ దేశం మద్దతు ఇవ్వలేదని ఆరోపించారు. "నేను నాలుగు ముఖ్యమైన అంశాలను అఖిలపక్ష సమావేశంలో లేవనెత్తాను. మొదటిది- పహల్గాం ఉగ్ర దాడి, నిఘా వైఫల్యం. రెండోది- ఆపరేషన్ సిందూర్ సమయంలో భారత్- పాక్ యుద్ధాన్ని తానే ఆపినట్లు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చెప్పారు. దానిపై వివరణ. మూడోది- భారతదేశ విదేశాంగ విధానం పూర్తిగా విఫలమైంది. మన స్నేహపూర్వక దేశాల సంఖ్య పెరిగి, శత్రు దేశాల సంఖ్య తగ్గినప్పుడు విదేశాంగ విధానం విజయవంతమవుతుంది. ఆపరేషన్ సిందూర్‌కు ప్రపంచంలో ఏ దేశం భారత్‌కు మద్దతు ఇవ్వలేదు. 1965లో పాక్‌తో యుద్ధం జరిగింది. కానీ ఏ ముస్లిం దేశం ఇండియాకు వ్యతిరేకంగా లేదు. 1971లో జరిగిన ఇండో-పాక్ యుద్ధం, కార్గిల్ వార్ సమయంలోనూ ఏ ముస్లిం దేశం భారత్‌కు వ్యతిరేకంగా లేదు. కానీ ఇప్పుడు ఎవరూ మనతో లేరు. ఇప్పుడా పరిస్థితి లేదు. అన్నింటికంటే ప్రమాదకరమైన విషయం ఏమిటంటే ఇప్పుడు భారత్‌లో ప్రజాస్వామ్యం పూర్తిగా అంతం కానుంది. బిహార్‌లో ఎస్ఐఆర్ జరుగుతోంది. దీంతో బిహార్ లో కోట్లాది మంది ప్రజల ఓట్లను తొలగిస్తున్నారు." అని రామ్ గోపాల్ యాదవ్ తెలిపారు. పార్లమెంటు వర్షాకాల సమావేశాలు నేపథ్యంలో కేంద్రం ఏర్పాటు చేసిన అఖిల పక్ష సమావేశానికి కాంగ్రెస్ ఎంపీలు గౌరవ్ గోగోయ్, కె. సురేశ్, జైరాం రమేశ్, శివసేన ఎంపీ శ్రీకాంత్ శిందే, కేంద్ర మంత్రి అనుప్రియ పటేల్, ఎన్ సీపీ (ఎస్ పీ) ఎంపీ సుప్రియా సూలే, బీజేపీ నేత రవి కిషన్ సహా మరికొందరు నాయకులు అఖిలపక్ష సమావేశంలో పాల్గొన్నారు. అలాగే ఎస్ పీ, వైసీపీ, జేడీయూ, ఏఐఏడీఎంకే, సీపీఎం, డీఎంకే ప్రతినిధులు కూడా ఈ సమావేశానికి హాజరయ్యారు.



మరోవైపు ప్రస్తుతం దేశమంతా అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మ అభిశంసన గురించే చర్చించుకుంటున్నారు. ఇప్పటికే ఎంపీల సంతకాల సేకరణ కూడా ప్రారంభమైంది. ఈ వర్షాకాల సమావేశాల్లో జస్టిస్ వర్మ అభిశంసన తీర్మానం ప్రవేశపెడుతున్నారు. అయితే ఒక హైకోర్టు జడ్జిని తొలగించడం అంత సులువేమీ కాదు. దీనికి చాలా కఠిన ప్రక్రియ ఉ ంటుంది. ఈ ఏడాది మార్చి వరకు యశ్వంత్ వర్మ ఢిల్లీ హైకోర్టులో జడ్జిగా ఉన్నారు. మార్చి 14న జస్టిస్ వర్మ వెకేషన్‌కు వెళ్లగా ఆయన నివాసంలో అగ్ని ప్రమాదం జరిగింది. మంటలు ఆర్పేందుకు వచ్చిన ఫైర్ సిబ్బందికి ఆయన ఇంట్లో కాలిపోయిన నోట్ల కట్టలు దొరికాయి. ఈ విషయాన్ని ఎవరికి చెప్పవద్దని జస్టిస్ వర్మ కుమార్తె వారికి చెప్పారు. అయినా విషయం బయటికి తెలిసింది. దీంతో ఈ విషయాన్ని సుప్రీంకోర్టు సుమోటోగా తీసుకుంది. వెంటనే సుప్రీంకోర్టు కొలీజియం ఆయన్ను అలహాబాద్ హైకోర్టుకు బదిలీ చేసింది. కానీ ఎలాంటి న్యాయపరమైన బాధ్యతలు అప్పగించలేదు. ఈ కమిటీ సదరు న్యాయమూర్తిపై వచ్చిన ఆరోపణలపై విచారిస్తుంది. సాక్ష్యాలను సేకరిస్తుంది. అంతేకాకుండా ఆ న్యాయమూర్తికి తన వాదనను వినిపించేందుకు అవకాశం కల్పిస్తుంది. విచారణ పూర్తైన తర్వాత, కమిటీ తన నివేదికను స్పీకర్ లేదా ఛైర్మన్‌కు సమర్పిస్తుంది. నివేదికలో న్యాయమూర్తిపై వచ్చిన ఆరోపణలు నిజమని తేలితే అభిశంసన తీర్మానాన్ని పార్లమెంటులో చర్చకు పెడతారు. చర్చ అనంతరం ఉభయ సభలు తీర్మానాన్ని ప్రత్యేక మెజారిటీతో ఆమోదించాలి. అంటే సభకు కనీసంగా 50 శాతం మంది హాజరవ్వాలి. అందులో మూడింట రెండొంతుల మెజారిటీ ఓట్లు పడితే ఆ సభలో తీర్మానం ఆమోదం పొందుతుంది. తర్వాత, తీర్మానాన్ని మరొక సభకు పంపుతారు. అక్కడా ప్రత్యేక మెజారిటీతో ఆమోదం పొందాల్సి ఉంటుంది. రెండు సభలు తీర్మానాన్ని ఆమోదించిన తర్వాత దాన్ని రాష్ట్రపతికి పంపిస్తారు. రాష్ట్రపతి అప్పుడు ఆ న్యాయమూర్తిని పదవి నుంచి తొలగించడానికి ఆదేశాలు జారీ చేస్తారు. ఈ అంశంలో ప్రభుత్వానికి ఎలాంటి సంబంధం ఉండదు. ఇది పూర్తిగా పార్లమెంటులో జరిగే ప్రక్రియ.

## కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్‌పై దాడికి యత్నం

మొదటిపేజీ తరువాయి..

శ్రీగణేష్ గన్‌మెన్‌ల నుంచి తుపాకీ సైతం యువకులు లాక్కునేందుకు యత్నించారు. పరిస్థితి గమనించిన ఎమ్మెల్యే శ్రీగణేష్ కారులో నుంచి బయటికి రాలేదు. అప్రమత్తమైన గన్‌మెన్లు ఎమ్మెల్యే కారును ఓయూ పీఎస్ కు తీసుకెళ్లాలని ఆ డ్రైవర్‌కు సూచించారు. ఉ స్మానియా యూనివర్సిటీ క్యాంపస్‌కు కేవలం 200 మీటర్ల దూరంలో ఘటన జరిగింది. ఎమ్మెల్యే శ్రీగణేష్ ఓయూ పీఎస్ పోలీసులను



ఆశ్రయించారు. మాణికేశ్వర్ నగర్‌లో బోనాల జాతరకు వెళ్తుండగా కొందరు తన కాన్వాయ్ ను అడ్డుకుని తనపై దాడిచేసి చంపాలని చూశారని ఫిర్యాదు చేశారు. ఎమ్మెల్యే శ్రీగణేష్ ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకున్న ఓయూ పీఎస్ పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఆ ఏరియాలో సీసీటీవీ ఫుటేజీ సేకరిస్తున్నారు. నిందితులను అరెస్ట్ చేసి చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. ఈ ఘటనపై డీసీపీ బాలాస్వామి మాట్లాడుతూ.. ఆరు బైకులపై 13 మంది వ్యక్తులు వెళుతూ ఎమ్మెల్యే శ్రీగణేష్ కారుకు దారి ఇవ్వలేదు. దాంతో ఎమ్మెల్యే శ్రీ గణేష్ కారు డ్రైవర్ హారన్ కొట్టాడు. ఆ వ్యక్తులు గుంపులు గుంపులుగా మారి బండ్లను రోడ్డుమీద నిలిపి ఎమ్మెల్యే వాహనంపై తిరగబడి దాడికి యత్నించారు. గన్ మెన్లు కిందకు దిగగానే ఆ దుండగులు విద్యానగర్ వైపు వెళ్లినట్లు ఈస్ట్ జోన్ డిసిపి బాలస్వామి వెల్లడించారు. ఎమ్మెల్యే ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు. రోడ్డుపై హంగామా చేయడంతో పాటు ఎమ్మెల్యేపై దాడికి యత్నించిన నిందితులను పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.

## బోనమెత్తిన
# భాగ్యనగరం

తరపున ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్ అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు. పలువురు ప్రముఖులు అమ్మవారిని దర్శించుకుని పునీతులయ్యారు. భాగ్యనగరం బోనమెత్తింది. అమ్మల కన్నా మాయమ్మ సల్లంగా సూడమ్మ అంటూ భక్తులు లాల్ దర్వాజ సింహవాహిని అమ్మవారిని దర్శించుకుంటున్నారు. వర్షాలు కురవాలని పిల్లాపాపలు, పాడి, పంటలు బాగుండాలని వేడుకుంటున్నారు. బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకుంటున్నారు. తెల్లవారుజామున కుమ్మరిబోనం సమర్పించడంతో ప్రారంభమైన బోనాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. భక్తుల బోనాలు, శివసత్తుల ఆటలు, పోతరాజుల విన్యాసాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ప్రభుత్వం తరపున ఉపముఖ్యమంత్రి దర్శించుకున్నారు. టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు, హైదరాబాద్ కలెక్టర్ హరిచందన అమ్మవారికి బోనం సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. రాష్ట్ర ప్రజలంతా సుఖశాంతులతో తులతూగాలని, ఆయురారోగ్యాలు చేకూర్చాలని వేడుకున్నామన్నారు. అమ్మవారి దర్శనం కోసం భక్తులకు 3 ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేశారు. 12 వందల మంది పోలీసులతో పటిష్ఠ భద్రతా ఏర్పాట్లు చేశారు. 300 సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి జాయింట్ కమాండ్ కంట్రోల్ రూం ద్వారా ప్రత్యేకంగా పర్యవేక్షిస్తున్నారు. ఆషాడ బోనాల పండగ వేళ జంటనగరాల్లో పండగవాతావరణం నెలకొంది. హైదరాబాద్ చార్మినార్ భాగ్యలక్ష్మీ అమ్మవారికి మంత్రి కోమటిరెడ్డితో కలిసి పొన్నం ప్రభాకర్ పట్టువస్త్రాలు సమర్పించారు. బోరబండలో పోచమ్మ ఆలయాన్ని మంత్రి తుమ్మల దర్శించుకున్నారు. అంబర్‌పేట, నారాయణగూడ



భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి ముదిరాజ్ అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. పీసీసీ అధ్యక్షుడు సహా కాంగ్రెస్ పార్టీ పలువురు ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు సహా పలువురు నేతలు అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ అభివృద్ధికి కావాల్సిన నిధులు అందిస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క భరోసా ఇచ్చారు. రాష్ట్రాన్ని అగ్రపథాన నిలపాలని అమ్మవారిని కోరుకున్నట్లు తెలిపారు. హైదరాబాద్‌లో ఆషాఢ బోనాలు చివరి అంకానికి చేరాయి. నాలుగో ఆదివారమైన ఇవాళ నిర్వహించే ఈ వేడుకల్లో అమ్మవారికి హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ బంగారు బోనం సమర్పించారు. కేంద్రమంత్రి బండిసంజయ్, బీజేపీ ఎంపీ లక్ష్మణ్, మాధవీ లత మహంకాళిని విఠల్‌వాడీ ఆలయాల్లో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పూజలు చేశారు. అంబర్ పేట మహంకాళి అమ్మవారికి ప్రభుత్వం తరపున నగర మేయర్ గద్వాల విజయలక్ష్మీ, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ బోనం సమర్పించారు. కార్వాన్ దర్బార్ మైసమ్మకు బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ప్రత్యేక పూజలు చేశారు. ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని కాంక్షించారు. మంచిర్యాల జిల్లాలో మంత్రి వివేక్ వెంకటస్వామి ) బోనమెత్తి సందడి చేశారు. ప్రజల సంక్షేమం, శాంతి, ఐక్యత, రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి కల్పన, భూగర్భ జనుల శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. ఆషాడ మాసం సందర్భంగా ఆదివారం మంచిర్యాల జిల్లాలోని మందమర్రి మండలం బొక్కలగుట్ట ప్రాంతంలోని గాంధారి మైసమ్మ తల్లి ఆలయంలో, నస్పూర్ మండలం సి.సి.సి. కార్నర్ లోని శ్రీ ఆదిపరాశక్తి భువనేశ్వరి మాత దేవాలయంలో ఆషాడ మాస బోనాల జాతర జరిగింది. మందమర్రి మండలం వెంకటాపూర్ గ్రామంలోని పోచమ్మ బోనాల పండుగలో పాల్గొనగా వేద పండితులు మంత్రోచ్ఛరణల మధ్య పూజలు నిర్వహించగా రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ మొక్కులు చెల్లించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ.. ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధిపై అమ్మవారి చల్లని చూపు ఉండాలని, రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి చేసి ప్రజలకు అవసరమైన సదుపాయాలను పూర్తి స్థాయిలో అందించేందుకు కృషి చేస్తాం. తెలంగాణ భూమి పరంపరగా శక్తి స్వరూపమైన గ్రామదేవతల ఆరాధనలో ముందుంటుంది. ఇలాంటి జాతరలు ప్రజల మానసిక శాంతికి, సామూహిక ఐక్యతకు వేదికగా నిలుస్తాయి. సంప్రదాయాలను గౌరవిస్తూ ప్రజల నమ్మకానికి విలువ ఇస్తామని, ఇలాంటి వేడుకల ద్వారా ప్రజలలో ఆధ్యాత్మిక భావన పెంపొందుతుంది. దేవతామూర్తుల ఆరాధనతో రాష్ట్ర అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని' చెప్పారు. అనంతరం స్థానిక బొక్కలగుట్టలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమానికి డి.సి.పి. ఎ.భాస్కర్ తో కలిసి హాజరయ్యారు. స్థానిక ప్రజా ప్రతినిధులు, ప్రజలు గ్రామంలో నెలకొన్న వివిధ సమస్యల వివరాలను రాష్ట్ర మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజా సంక్షేమం దిశగా నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. రాష్ట్రంలోని ప్రజలందరి అభిప్రాయాలను గౌరవిస్తూ ఆధ్యాత్మిక అభివృద్ధికి చర్యలు తీసుకుంటుందని తెలిపారు. బొక్కలగుట్ట గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించే దిశగా అధికారుల సమస్యలతో చర్యలు తీసుకుంటామని తెలిపారు. చెన్నూరు నియోజకవర్గ పరిధిలో ప్రజలకు నాణ్యమైన విద్యుత్ అందించేందుకు దాదాపు 5 కోట్ల రూపాయల వ్యయంతో సబ్ స్టేషన్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇప్పటి వరకు 2 సబ్ స్టేషన్లను ప్రారంభించడం జరిగిందని, మిగతా 3 సబ్ స్టేషన్ల కొరకు స్థలాలను గుర్తించి ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రైతు సంక్షేమానికి అధిక ప్రాధాన్యతనిస్తూ రైతు భరోసా పథకం రెండో భాగంగా 9 రోజులలో 9 వేల కోట్ల రూపాయలు అర్హులైన రైతుల ఖాతాలలో జమ చేయడం జరిగిందని తెలిపారు. పంట సాగు ప్రారంభానికి ముందే పెట్టుబడి సాయం అందించడంతో రైతులు సంతోషంగా ఉన్నారని తెలిపారు. అర్హులైన నిరుపేదలందరికీ గూడు కల్పించేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా చర్యలు తీసుకుంటుందన్నారు. ప్రతి నియోజకవర్గానికి 3 వేల 500 ఇండ్ల చొప్పున రాష్ట్ర వ్యాప్తంగా 4 లక్షల 50 వేల ఇందిరమ్మ ఇండ్లు అందించేందుకు ఏర్పాట్లు చేస్తామన్నారు. రేషన్ కార్డుదారులకు జూన్, జులై, ఆగస్టు 3 సంబంధించి ప్రజా పంపిణీ వ్యవస్థలో చౌక ధరల దుకాణాల ద్వారా సన్నబియ్యంను ఉచితంగా పంపిణీ చేశామన్నారు. రేషన్ కార్డుల కొరకు దరఖాస్తు చేసుకున్న వారి వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హత గల వారికి కార్డులు జారీ చేస్తామని తెలిపారు. మహిళల ఆర్థిక అభివృద్ధికి అవకాశం కల్పిస్తూ ఇందిరమ్మ మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా స్వయం సహాయక సంఘాల మహిళలను ప్రోత్సహిస్తూ అనేక వ్యాపారాలలో అకాశం కల్పిస్తామని తెలిపారు. ఆరోగ్యశ్రీ పథకం పరిమితిని 10 లక్షల రూపాయలకు పెంచి నిరుపేదలకు కార్పొరేట్ వైద్యాన్ని అందించేందుకు ఈ చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. పేద ప్రజల కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి అందించేందుకు సమన్వయంతో కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. మరోవైపు బోనాల పండుగ సందర్భంగా హైదరాబాద్‌లో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆదివారం బిజీబిజీగా గడిపారు. అన్ని ప్రాంతాలను పర్యటిస్తూ సాయంత్రం అంబర్‌పేట మహంకాళి ఆలయంలో బోనాల పండుగలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు ఫలాహార బండ్ల ఊరేగింపులో కూడా పాల్గొన్నారు.





## హిందువులు గర్వించేలా ఉత్సవాలు
# నిర్వహిస్తాం

మొదటిపేజీ తరువాయి..

జిహాదీ గ్యాంగ్‌ల కారణంగా ఓల్డ్ సిటీ నుంచి వలస వెళ్లిన హిందువులు ఇప్పుడు భయం లేకుండా తిరిగి రావాలని పిలుపునిచ్చారు. "ఓల్డ్ సిటీ అందరిదీ, అందరికీ రక్షణ కల్పించడం ప్రభుత్వ బాధ్యత" అని ఆయన అన్నారు. భాగ్యలక్ష్మి ఆలయం హిందూ పునరుజ్జీవనానికి చిహ్నంగా నిలిచిందని, ఇప్పుడు ఆ ప్రాంతంలో సానుకూల మార్పు కనిపిస్తోందని ఆయన పేర్కొన్నారు.




### PUBLIC NOTICE

General public are hereby informed that my client M/s. Brew Craft, a partnership Firm having its PAN: ABEFB4364K and Firm No. 652 of 2025, registered office at H. No. 04-069/33 to 40/205/ Laxmi Arcade Laxmi Ganga Enclave, Quthbullapur, Medchal, Telangana, India. Represented by its partners Suneela Gaddam, Tulasi Shoba have decided to dissolve the said firm. Any person having any claim or objection may inform to the undersigned in writing within a week from today failing which the firm will proceed with the dissolution process.

**Garg & Associates (Law Firm) Shop No. 10, Soni Complex, Prashanthi Nagar, Kukatpally, Hyderabad-500072 Mobile : 7993366186**

### PUBLIC NOTICE

General public are hereby informed that my client **M/s. VARAHI CAREER SOLUTIONS,** a partnership Firm having its PAN: AAXFV5019M and Firm No. 774 of 2023, registered office at H.No. 1-2-606/126, 3rd Floor, Marnatha Church, Bandamaisamma Nagar, Hyderabad, Telangana, India. Represented by its partners Picini Sai Harshitha, Palla Ganeswara have decided to dissolve the said firm. Any person having any claim or objection may inform to the undersigned in writing within a week from today failing which the firm will proceed with the dissolution process.

**Garg & Associates (Law Firm) Shop No. 10, Soni Complex, Prashanthi Nagar, Kukatpally, Hyderabad - 500072 Mobile : 7993366186**



తియ్యని వంటకాలు అంటే సహజంగానే చాలా మందికి ఎంతో ఇష్టంగా ఉంటుంది. ఇంట్లో లేదా బయట ఫంక్షన్లలో, ఇతర ఎక్కడైనా సరే తీపి వంటకాలు కనిపిస్తే రుచి చూసే దాకా వదలరు. తియ్యని వంటకాలను చూడగానే చాలా మందికి నోట్లో నీళ్లూరతాయి. అయితే తియ్యని వంటకాల కోసం ఎక్కువగా ఫూల్ మఖనాలను ఉపయోగిస్తారు. వీటిని ఆయా వంటల్లో వేసినట్లు కూడా చాలా మందికి తెలియదు. ఇక ఫూల్ మఖనాలను చాలా మంది బయట మార్కెట్‌లో చూసే ఉంటారు. వీటినే లోటస్ సీడ్స్ అని, తామర విత్తనాలు అని కూడా అంటారు. తామర విత్తనాలను వేయించి వీటిని తయారు చేస్తారు.

# ఫూల్ మఖనా లాభాలు తెలుసా..?

ఫూల్ మఖనాలు కాస్త ఖరీదు ఎక్కువగానే కలిగి ఉంటాయి. అయితే ఇవి అందించే ప్రయోజనాలు మాత్రం అద్భుతమనే చెప్పాలి. ఫూల్ మఖనాలను తరచూ ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల అనేక అద్భుతమైన ఆరోగ్యకర ప్రయోజనాలను పొందవచ్చని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.

**అధిక బరువు ఉన్నవారికి..**

ఫూల్ మఖనాలలో ఫైబర్ అధికంగా ఉంటుంది. అలాగే వీటిల్లో క్యాలరీలు కూడా తక్కువగానే ఉంటాయి. వీటిని తింటే ఎక్కువ సేపు ఉన్నా కడుపు నిండి ఉన్నట్లుగానే అనిపిస్తుంది. ఆకలి వేయదు. దీంతో తీసుకునే ఆహారం పరిమాణం తగ్గుతుంది. ఫలితంగా అధిక బరువును తగ్గించుకోవచ్చు. బరువు తగ్గాలని చూస్తున్నవారు తమ డైట్ ప్లాన్‌లో ఫూల్ మఖనాలను చేర్చుకుంటే ఎంతగానో ప్రయోజనం ఉంటుంది. అలాగే వీటిని తింటే గుండె ఆరోగ్యంగా ఉంటుంది. ఫూల్ మఖనాలలో మెగ్నీషియం ఎక్కువగా ఉంటుంది. సోడియం తక్కువగా ఉంటుంది. అందువల్ల వీటిని తింటే బీపీ అదుపులో ఉంటుంది. దీని వల్ల గుండె పనితీరు మెరుగు పడుతుంది.

**కిడ్నీ సమస్యలు ఉన్నవారికి..**

ఫూల్ మఖనాలలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. దీంతో గుండె జబ్బులు రాకుండా అడ్డుకోవచ్చు. అధ్యయనాలు చెబుతున్న ప్రకారం ఫూల్ మఖనాలను తినడం వల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుందట. హార్ట్ ఎటాక్‌లు రాకుండా చూసుకోవచ్చని చెబుతున్నారు. ఫూల్ మఖనాలను తింటే కిడ్నీలు ఆరోగ్యంగా ఉంటాయి. కిడ్నీల్లో ఉండే వ్యర్థాలు బయటకు పోతాయి. దీంతో కిడ్నీ స్టోన్లు ఏర్పడకుండా చూసుకోవచ్చు. అలాగే పొటాషియం ఎక్కువగా ఉంటుంది కనుక కిడ్నీలపై పడే భారం తగ్గుతుంది. దీంతో కిడ్నీ వ్యాధులు రాకుండా ఉంటాయి. ఫూల్ మఖనాలను తింటే క్యాల్షియం సమృద్ధిగా లభిస్తుంది. ఇది ఎముకలను దృఢంగా మారుస్తుంది. ఆస్టియోపోరోసిస్ వంటి ఎముకల వ్యాధులు రాకుండా నివారిస్తుంది. కనుక ఫూల్ మఖనాలను తరచూ ఆహారంలో భాగం చేసుకోవాలి.


**వీరు తినకూడదు..**

అయితే ఫూల్ మఖనాలను తింటే ఆరోగ్య ప్రయోజనాలు కలిగినప్పటికీ కొందరికి వీటిని తింటే పడవు. గ్యాస్, అజీర్తి, మలబద్దకం వంటి సమస్యలు




వచ్చే అవకాశాలు ఉంటాయి. అలాంటి వారు ఫూల్ మఖనాలను తినడం మానేయాలి. ఇక ఫూల్ మఖనాలను మోతాదులో తింటే ఏమీ కాదు. కానీ అధికంగా తింటే మాత్రం షుగర్ లెవల్స్ పెరిగిపోయే ప్రమాదం ఉంటుంది. కనుక షుగర్ వ్యాధి ఉన్నవారు వీటిని తింటే అప్రమత్తంగా ఉండాలి. అలాగే కొందరికి వీటిని తింటే అలర్జీలు వచ్చే చాన్స్ ఉంది. ఫుడ్ అలర్జీ సమస్య ఉన్నవారు కూడా వీటిని తినకపోవడమే మంచిది. ఇక మిగిలిన ఎవరైనా సరే ఫూల్ మఖనాలను తినవచ్చు. దీంతో లాభాలను పొందవచ్చు.

# రోజూ ఒక కప్పు చెర్రీపండ్లు



చెర్రీ పండ్లు చూసేందుకు ఎంతో ఆకర్షణీయంగా కనిపిస్తాయి. వీటిని ఎక్కువగా తీపి వంటకాల తయారీలో ఉపయోగిస్తుంటారు. చెర్రీ పండ్లను స్వీట్లు లేదా కేకులపై పెట్టి ఇస్తుంటారు. కేవలం ఆ సమయంలో మాత్రమే ఈ పండ్లను తింటుంటారు. అయితే వాస్తవానికి తీపిగా ఉన్నప్పటికీ ఈ పండ్ల ద్వారా మనకు లభించే క్యాలరీలు చాలా తక్కువే. చెర్రీ పండ్లను రోజువారి ఆహారంలో కచ్చితంగా భాగం చేసుకోవాలని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. చెర్రీ పండ్లతో అనేక లాభాలు ఉంటాయని వారు అంటున్నారు. చెర్రీ పండ్లలో మన శరీరానికి ఉపయోగ పడే అనేక పోషకాలు ఉంటాయి. ముఖ్యంగా విటమిన్ సి, పొటాషియం, ఫైబర్ వంటి పోషకాలు చెర్రీ పండ్లలో సమృద్ధిగా ఉంటాయి. ఇవి మనకు రోగాలు రాకుండా చూస్తాయి. శరీరానికి పోషణను అందిస్తాయి. దీంతో పోషకాహార లోపం ఏర్పడకుండా చూసుకోవచ్చు.

**గౌట్, యూరిక్ యాసిడ్ నుంచి విముక్తి..**

చెర్రీ పండ్లు మనకు మార్కెట్‌లో ఏడాది పొడవునా అందుబాటులో ఉంటాయి. అయితే ఇవి ఎక్కువగా వేసవి సీజన్‌లో వస్తాయి. ఈ సీజన్‌లో మనకు బయట రహదారుల పక్కన బండ్లపై ఈ పండ్లు ఎక్కువగా కనిపిస్తుంటాయి. అందువల్ల ఈ పండ్లను మనం ఎప్పుడు కావాలంటే అప్పుడు కొని తినవచ్చు. ఇక చెర్రీ పండ్లలో ఆంథో సయనిన్స్ అనే యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. వీటి వల్లే ఈ పండ్లు అంత ఎర్రని రంగులో ఆకర్షణీయంగా కనిపిస్తాయి. అందువల్ల చెర్రీ పండ్లను తింటుంటే శరీరంలోని వాపులు తగ్గిపోతాయి. ముఖ్యంగా ఆర్థరైటిస్, గౌట్ వంటి సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. శరీరంలో యూరిక్ యాసిడ్ అధికంగా ఉన్నవారికి చెర్రీ పండ్లు ఎంతగానో మేలు చేస్తాయి. ఈ పండ్లను రోజూ తింటుంటే యూరిక్ యాసిడ్ లెవల్స్ తగ్గుతాయి. దీంతో గౌట్ నుంచి ఉపశమనం లభిస్తుంది.

**నిద్రలేమి సమస్యకు..**

చెర్రీ పండ్లలో విటమిన్ సి అధికంగా ఉంటుంది. అలాగే పొటాషియం, ఫైబర్ కూడా సమృద్ధిగానే ఉంటాయి. ఇవి రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా మారుస్తాయి. పొటాషియం వల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హైబీపీ తగ్గుతుంది. జీర్ణక్రియ మెరుగు పడుతుంది. రోజూ విరేచనం సాఫీగా అవుతుంది. మలబద్దకం తగ్గుతుంది. చెర్రీ పండ్ల ద్వారా మనకు మెలటోనిన్ అనే హార్మోన్ సహజసిద్ధంగా లభిస్తుంది. ఇది నిద్రను ప్రేరేపిస్తుంది. కనుక రాత్రి పూట చెర్రీ పండ్లను తింటున్నా లేదా వాటి జ్యూస్‌ను తాగినా చక్కగా నిద్రపోవచ్చు. పడుకున్న వెంటనే గాఢ నిద్రలోకి జారుకుంటారు. నిద్రలేమి నుంచి బయట పడవచ్చు.

**గుండె ఆరోగ్యానికి..**

ఈ పండ్లలో యాంటీ ఇన్‌ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. ఇవి శారీరక శ్రమ లేదా వ్యాయామం చేసేవారికి ఎంతో మేలు చేస్తాయి. ఈ పండ్లను తింటే ఒళ్లు నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. అలాగే కండరాల నొప్పులు, వాపులు తగ్గుతాయి. శారీరక శ్రమ నుంచి త్వరగా రికవరీ అవుతారు. మళ్లీ చురుగ్గా పనిచేసేందుకు కావల్సిన శక్తి లభిస్తుంది. చెర్రీ పండ్లలో గుండెకు ఎంతగానో మేలు చేసే అనేక సమ్మేళనాలు ఉంటాయి. ముఖ్యంగా ఆంథో సయనిన్స్, ఫ్లేవనాయిడ్స్ ఈ పండ్లలో ఉంటాయి. ఇవి గుండె జబ్బులు వచ్చే అవకాశాలను గణనీయంగా తగ్గిస్తాయి. కొలెస్ట్రాల్, బీపీని అదుపులో ఉంచుతాయి. దీంతో గుండె సంబంధ వ్యవస్థ మెరుగ్గా పనిచేస్తుంది. ఇలా చెర్రీ పండ్లను రోజువారి ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.

# మితిమీరిన కోపం తీవ్రమైన వ్యాధులకు దారి తీస్తుంది..



**కోపం రావడం సర్వసాధారణం, కానీ మీకు ఎక్కువ కోపం వచ్చినప్పుడు అది తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు దారి తీస్తుంది. దీని వల్ల మీరు వివిధ రకాల సమస్యలను ఎదుర్కోవలసి వస్తుంది. దానిని ఎలా నియంత్రించాలో ఇప్పుడు తెలుసుకుందాం..**

మనిషికి కోపం రావడం సర్వసాధారణం, కానీ మీకు ఎక్కువ కోపం వచ్చినప్పుడు అది తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు దారి తీస్తుంది. దీని వల్ల మీరు వివిధ రకాల సమస్యలను ఎదుర్కోవలసి వస్తుంది. చిన్న చిన్న విషయాలకే కోపం వస్తుందా? లేదా మీరు చిరాకు పడుతున్నారా? మీ సమాధానం అవును అయితే, మీరు కోపానికి సంబంధించిన సమస్యలతో ఇబ్బంది పడుతుండవచ్చు. అయితే, దానిని ఎలా నియంత్రించాలో ఇప్పుడు తెలుసుకుందాం..

**మితిమీరిన కోపం వల్ల ఆరోగ్య సమస్యలు**

మితిమీరిన కోపం నిద్ర రుగ్మతలకు దారితీస్తుంది. ఇది ఆందోళన, నిరాశ, అధిక రక్తపోటు, చర్మ సమస్యలు, తామర, గుండెపోటు, స్ట్రోక్ ప్రమాదాన్ని పెంచుతుంది. అదనంగా, ఇది మిమ్మల్ని డిప్రెషన్‌కు గురి చేస్తుంది, ఆందోళనను పెంచుతుంది. గుండె సంబంధిత సమస్యలకు దారితీస్తుంది. అందువల్ల, మంచి ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి కోపాన్ని నియంత్రించుకోవడం చాలా అవసరం.

**కోపాన్ని నియంత్రించే మార్గాలు**

మీకు ఎక్కువ కోపం వచ్చినప్పుడు.. మీ మనస్సు, మెదడు ప్రశాంతంగా ఉండే వరకు కొంత సమయం వరకు పరిస్థితి నుండి దూరంగా ఉండండి. మీకు కోపం వచ్చినప్పుడు మీ సమస్యను ఇష్టమైన వారితో షేర్ చేసుకోండి.
మీకు విపరీతమైన కోపం వచ్చినప్పుడు, ఒక గ్లాసు చల్లని నీరు తాగాలి.
మీకు ఎక్కువ కోపం వచ్చినప్పుడు లోతైన శ్వాస తీసుకోండి. కాసేపు కళ్ళు మూసుకొని మీ శరీరానికి విశ్రాంతి ఇవ్వండి.
అలాగే, మీరు ఎందుకు కోపంగా ఉన్నారో అర్థం చేసుకోవడానికి ప్రయత్నించండి. మీ కోపాన్ని నియంత్రించుకోండి. అలాంటి పరిస్థితులను ఎదుర్కోవటానికి తగిన ప్రణాళికను రూపొందించండి.

# చర్మానికి పెర్‌ఫ్యూమ్ డేంజర్..

**ఈ రోజుల్లో పెర్‌ఫ్యూమ్ వేసుకోకుండా ఇప్పుడు బయట అడుగుపెట్టేవారు అతితక్కువ. మంచి సువాసన కలిగించే పెర్‌ఫ్యూమ్ పొరపాటున ఈ శరీర భాగాలపై వేసుకుంటే మాత్రం చర్మానికి చాలా డేంజర్. కాబట్టి, చర్మ వ్యాధులు రాకుండా సురక్షితంగా పెర్‌ఫ్యూమ్ ఎలా ఉపయోగించాలో తెలుసుకోండి..పెర్‌ఫ్యూమ్ వాడటం చాలా సులభం. జస్ట్ స్ప్రే చేస్తే చాలు. ఇది శరీరానికి రాసుకోవడం వల్ల మంచి సువాసన మిమ్మల్ని చుట్టుముట్టి మనసుకి హాయిగా అనిపిస్తుంది. ఇందులో చక్కటి పరిమళాలు వల్ల మానసిక ప్రశాంతత కలిగి ఆత్మవిశ్వాసమూ పెరుగుతుంది. కానీ రసాయనాలతో తయారయ్యే పెర్‌ఫ్యూమ్ సరిగ్గా ఉపయోగించకపోతే అత్యంత హానికరం కావచ్చు. శరీరంలోని కొన్ని భాగాల్లో అవగాహన లేక సెంటు స్ప్రే చేస్తే అందులో వాడే కెమికల్స్ తీవ్ర దుష్ప్రభావాలు కలిగిస్తాయి. ఈ రసాయనాలు అనేక చర్మవ్యాధులకు కారణమవుతాయి. అందువల్ల, ఏయే భాగాల్లో పెర్‌ఫ్యూమ్ ఉపయోగించకూడదో ఇప్పుడు తెలుసుకుందాం..**



ఈ శరీర భాగాల్లో పెర్‌ఫ్యూమ్ వాడవద్దు.. 1.పెర్‌ఫ్యూమ్‌లో ఆల్కహాల్, ఇతర రసాయనాలు ఉంటాయి. ఇవి ముఖం, కళ్ళకు హానికలిస్తాయి. కాబట్టి జాగ్రత్తగా స్ప్రే చేసుకోవాలి.
2. అండర్ ఆర్మ్‌లకు ఎట్టి పరిస్థితుల్లో పెర్‌ఫ్యూమ్ పూయవద్దు. ప్రత్యేకించి షేవ్ చేసిన వెంటనే అస్సలు అప్లై చేయకండి. ఎందుకంటే ఇది చర్మంపై చికాకు, దద్దుర్లు కలిగిస్తుంది.
3. ప్రైవేట్ పార్ట్స్ చుట్టూ పెర్‌ఫ్యూమ్ పూయడం చాలా హానికరం. ఇది చికాకుతో పాటు ఇతర చర్మ వ్యాధులు వచ్చేందుకు కారణమవుతుంది.
4. స్క్రాచ్ లేదా గాయం ఉన్న ప్రదేశానికి పెర్‌ఫ్యూమ్ రాయవద్దు. చికాకుతో, నొప్పిని కలిగి చెడు ప్రభావం చూపిస్తుంది.
5. నోరు, ముక్కు చుట్టూ పెర్‌ఫ్యూమ్ పూయడం మానుకోవాలి. పొరపాటున ఇలా చేస్తే ఇందులోని హానికరమైన రసాయనాలు నేరుగా శరీరంలోకి చేరి హాని కలిగిస్తాయి.
6. కడుపు, నాభి చుట్టూ ఉన్న చర్మం సున్నితంగా ఉంటుంది. ఇక్కడ పెర్‌ఫ్యూమ్ పూయడం అంత మంచిది కాదు.
7. చెవి లోపల లేదా చుట్టూ అప్లై చేయడం వల్ల చికాకు పట్టి క్రమంగా ఇన్ఫెక్షన్ వస్తుంది. అయితే, చెవి వెనుక పూయవచ్చు.
8. మీ చర్మంపై చెమట మరియు ధూళి ఉంటే, పెర్ఫ్యూమ్ రాయవద్దు. ఇది చికాకు మరియు సంక్రమణకు కారణమవుతుంది.

పెర్ఫ్యూమ్‌ను పరీక్షించడానికి చిట్కాలు
1. చర్మం పైన లేదా సాధారణ క్లాత్ పైన : మణికట్టు లేదా చెవి వెనుక చర్మం లేదా సాదా రంగు బట్టపైన కొద్ది మొత్తంలో అప్లై చేసి15-30 నిమిషాలు తర్వాత సువాసన ఎంత బలంగా ఉంది అనే దాన్ని బట్టి నాణ్యత అంచనా వేయండి.
2. ఉదయం పూట వాసన పీల్చుకునే సామర్థ్యం ఎక్కువ ఉంటుంది. అప్పుడు పరీక్షిస్తే మేలు.
3. ఒకేసారి అనేక పెర్ఫ్యూమ్‌లను పరీక్షించడం మానుకోండి.
4.పెర్ఫ్యూమ్ టెస్టింగ్ స్ట్రిప్ ఉపయోగించి కూడా సువాసనను మరింత ఖచ్చితంగా అంచనా వేయవచ్చు.
5.పెర్ఫ్యూమ్‌ను రుద్దవద్దు. మీ చర్మం లేదా ఫ్యాబ్రిక్‌పై సున్నితంగా అద్దండి.

**ఇన్ఫెక్షన్ నివారణకు చిట్కాలు:**
1. మంచి నాణ్యత, స్వచ్ఛత కలిగిన పెర్ఫ్యూమ్‌లనే ఎంచుకోండి. ఎందుకంటే, చౌకైన పెర్‌ఫ్యూమ్‌లలో నకిలీవే అధికం. ఇందులో ఇన్ఫెక్షన్‌లకు కారణమయ్యే హానికరమైన రసాయనాలు అధికంగా ఉంటాయి.
2. పెర్‌ఫ్యూమ్‌ను నేరుగా పీల్చుకోవద్దు. కాస్త గాలి ఎక్కువగా ఉన్న గదిలో స్ప్రే చేసుకుంటే శ్వాస సంబంధిత సమస్యలు రావు.
3. స్ప్రే చేసుకునేటప్పుడు ఎంత పరిమాణంలో వేసుకుంటున్నారో గమనించండి. ఎందుకంటే పెర్‌ఫ్యూమ్ అధిక మొత్తంలో వాడితే ఇన్‌ఫెక్షన్లు వస్తాయి.
4. మణికట్టు, మెడ, చెవుల వెనుక, మోచేతులు వంటి పల్స్ పాయింట్లు ఉన్న ప్రదేశాలకే ఎల్లప్పుడూ పెర్‌ఫ్యూమ్ రాయండి. ఇలా చేస్తే సువాసన ఎక్కువసేపు ఉండి మీరు తాజా అనుభూతి చెందుతారు.
5. పెర్‌ఫ్యూమ్ బాటిల్ మూత శుభ్రంగా ఉంచుకోండి. ఎల్లప్పుడూ మూసి ఉంచండి. అప్పుడు దుమ్ము లేదా బ్యాక్టీరియా దానిలోకి ప్రవేశించదు.
6. కొత్త పెర్‌ఫ్యూమ్ అప్లై చేసుకునేటప్పుడు చిన్న ప్రాంతంలో ప్యాచ్ టెస్ట్ చేయండి. ఇది మీకు పెర్‌ఫ్యూమ్ అలెర్జీ ఉందో లేదో తెలియజేస్తుంది.
7. పెర్‌ఫ్యూమ్ రాసుకున్న తర్వాత చేతులను శుభ్రంగా కడుక్కోవాలి.
8. పెర్‌ఫ్యూమ్ పిల్లలు. పెంపుడు జంతువులకు దూరంగా ఉంచండి.
9. గడువు ముగిసిన ఉత్పత్తుల విషయంలో జాగ్రత్తగా ఉండండి. లేబుల్ చదివి హైపోఆలెర్జెనిక్ లేదా సువాసన లేని వాటినే ఎంపిక చేసుకోండి.

# కాళ్ల వాపు వేధిస్తోందా?



శరీరానికి ప్రొటీన్లు ఎంతో అవసరం. అయితే, ఇవి జీర్ణం కాని పక్షంలో కొన్ని రకాల సమస్యలు ఉత్పన్నమవుతాయి. అవేంటో ఈ కథనంలో కూలంకషంగా తెలుసుకుందాం.

**కాళ్ల వాపు వేధిస్తోందా? మీకీ సమస్య ఉన్నట్టే!**

ఇంటర్నెట్ డెస్క్: ప్రొటీన్లు, పీచు పదార్థం పుష్కలంగా ఉన్న ఆహారం అత్యుత్తమమైనది. ఈ ఆహారం తింటే రోజుంతా కడుపు నిండుగా ఉన్నట్టు అనిపిస్తుంది. తద్వారా అతిగా తినే సమస్య నుంచి బయటపడతారు. ఈ తరహా ఫుడ్స్ ఆకలికి సంబంధించిన హార్మోన్లను కూడా నియంత్రణలో ఉంచుతుంది. షుగర్ లెవెల్స్ స్థిరంగా ఉండేలా చేస్తుంది. అయితే, ప్రొటీన్ సరిగా జీర్ణం కాని వ్యక్తుల్లో కొన్ని సమస్యలు కూడా వస్తాయి.ప్రొటీన్లు సరిగా జీర్ణం కావట్లేదనేందుకు కాళ్లు చేతుల్లో వాపు ఓ ముఖ్య సంకేతం. అయితే, ఈ సమస్యకు ఇతర ప్రమాదకర కారణాలు కూడా ఉండొచ్చు. కాబట్టి, కాళ్లు చేతులు వాస్తున్నాయనగానే ఆలస్యం చేయకుండా వైద్యులను సంప్రదించాలి.
ప్రొటీన్లు ఉన్న ఆహారం తింటే కడుపు చాలా సేపు నిండుగా ఉన్నట్టు అనిపిస్తుంది. అయితే, ప్రొటీన్లు సరిగా జీర్ణం కాని పక్షంలో పదే పదే ఆకలిగా అనిపిస్తుంది. కాబట్టి, ఈ విషయంపై దృష్టి పెట్టాలి.

**అలర్ట్.. ఈ లక్షణాలు కనిపిస్తే ఫ్యాటీ లివర్ ఉన్నట్టు అనుమానించాలి**

ప్రొటీన్లు తక్కువగా ఉంటే గాయాలు నయం కావడం ఆలస్యం అవుతుంది. అంతేకాకుండా, కాళ్లు బెణకడం, లేదా పని ప్రదేశాల్లో తరచూ గాయాలపాలవడం వంటివి జరుగుతుంటాయి. ప్రొటీన్ల కొరత కారణంగా శరీరంలో కొల్లాజెన్ తయారీ తగ్గి ఇలాంటి సమస్యలు ఉత్పన్నమవుతాయని వైద్యులు చెబుతున్నారు.
ఇక శరీరానికి ప్రొటీన్లు సరిగా అందకపోతే నడక తీరులో కూడా మార్పులు వస్తాయి. కాబట్టి, 55 ఏళ్లు పైబడిన వారు ఈ విషయంలో జాగ్రత్త వహించాలి. ప్రొటీన్ల కొరతతో కండరాలు క్షీణిస్తాయి. జీవక్రియలు కూడా నెమ్మదిస్తాయి. చివరకు రక్తహీనత బారిన కూడా పడతారు.

**పంటి నొప్పితో బాధపడుతున్నారా? ఈ చిన్న ట్రిక్‌తో తక్షణ రిలీఫ్!**

ఇక ప్రొటీన్లు సరిగా అందకపోతే భావోద్వేగాల్లో కూడా తీవ్రస్థాయిలో మార్పులు చోటుచేసుకుంటాయి. మెదడులో భావోద్వేగాలను నియంత్రించే న్యూరోట్రాన్స్‌మిటర్ల తయారీకి ప్రొటీన్లు అవసరం. ప్రొటీన్లు సరిగా అందని పక్షంలో న్యూరోట్రాన్స్‌మిటర్ల తయారీ మందగించి భావోద్వేగాలపై నియంత్రణ తగ్గుతుంది. ఇలాంటి సందర్భాల్లో చివరకు చికాకు, ఆగ్రహం పెరుగుతాయి. కొన్ని సందర్భాల్లో డిప్రెషన్ తలెత్తుతుంది. కాబట్టి, శరీరంలో ఈ మార్పులు కనిపించినప్పుడు వెంటనే తగు దిద్దుబాటు చర్యలు తీసుకోవాలని నిపుణులు చెబుతున్నారు. లేని పక్షంలో సమస్య తీవ్రమైన మరిన్ని ఆరోగ్య సమస్యలు చుట్టుముడతాయని హెచ్చరిస్తున్నారు.

# రైతులకు స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం రైతులకు రుణాలు ఇవ్వాలి

## – మంత్రి తుమ్మలకు వినతిపత్రం అందజేసిన ఏఐకెఎఫ్ రాష్ట్ర బృందం




వరంగల్ ,జులై20 (సాక్ష్యం న్యూస్ ) : రైతుల ప్రస్తుత తక్షణ అవసరాలైన సరిపడా యూరియా, పంట రుణాలు రెండు లక్షల రుణమాఫీని భేషరత్తుగా అందించాలని, రైతులకు స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం రైతులకు రుణాలు ఇచ్చి ప్రభుత్వం చిత్తశుద్ధి ప్రదర్శించి రైతులను ఆదుకోవాలని ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రతినిధి బృందం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు అఖిలభారత రైతు సమాఖ్య (ఏఐకెఎఫ్) రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు వల్లెపు ఉపేందర్ రెడ్డి రాష్ట్ర అధ్యక్షులు వస్కుల మట్టయ్య ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ సహాయ కార్యదర్శి ఎన్ రెడ్డి హంసారెడ్డి ఏఐఏ డబ్ల్యుఎఫ్ రాష్ట్ర కార్యదర్శి గోనె కుమారస్వామిల ఆధ్వర్యంలోని ప్రతినిధి బృందం ప్రస్తుత రైతుల ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కలసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో గత సంవత్సరం కంటే 40 శాతం తక్కువ పంటలు వేసిన అందుకు తగిన విధంగా సరైన వ్యవసాయ ప్రణాళిక రూపొందించి పంట రుణాలు ఎరువులు రుణమాఫీ చేయకపోవడం వల్ల రైతాంగం తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారన్నారు. రైతుల పంటలకు సరిపడా యూరియా దొరకక రోజంతా లైన్ లో నిలబడి అష్ట కష్టాలు పడితే ఒకటి రెండు బస్తాలకు మించి ఇవ్వడం లేదన్నారు. మరోవైపు రైతుల్లో కన్ఫ్యూజన్ నింపే విధంగా సరిపడా ఉందని ఒకవైపు ప్రత్యామ్నాయంగా వెతకాలని మరోవైపు డీలర్లే కృత్రిమ కొరత సృష్టిస్తున్నారని ఇంకోవైపు పరస్పర విరుద్ధమైన ప్రకటనలతో కాలం వెళ్ళబుచుతూ రైతుల యూరియా కొరతను మాత్రం తీర్చడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ పట్ల వివక్షతను మాని రాష్ట్ర కోట కనుగుణంగా యూరియాను పంపించాలని డిమాండ్ చేశారు. రైతుల పట్ల ఎంత మాత్రం చిత్తశుద్ధి ఉన్న తక్షణమే రైతుల సరిపడా యూరియాను అందుబాటులో ఉంచాలని, దీంతోపాటు పంటల పెట్టుబడి కోసం పంట రుణాలు ఇచ్చే విషయంలో బ్యాంకర్లు కుంటి సాకులతో అనేక ఇబ్బందులు గురి చేస్తున్నారని ఎస్ఎల్బీసీ ఆదేశాలు స్పష్టంగా ఉన్న అమలు చేయడం లేదని ప్రభుత్వం సైతం పట్టించుకోకపోవడం వల్ల రైతులు ప్రైవేట్ వడ్డీ వ్యాపారాలు ఆశ్రయించి తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. ఇప్పటికైనా తక్షణమే పంట వేసిన ప్రతి రైతుకు స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం పంట రుణాలు ఇవ్వాలని ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం రెండు లక్షల పంట రుణం మాఫీ బేసరత్తుగా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు పోతుగంటి కాశి వస్కుల కిరణ్ ఇమ్మానుయేల్ తదితరులు పాల్గొన్నారు.

# గౌడ కులస్తులపై కల్తీ పేరిట దాడులను వెంటనే అరికట్టాలి

## – జేఏసీ రాష్ట్ర చైర్మన్ అమరవేణి నర్సాగౌడ్



నిర్మల్ జులై 20 (సాక్ష్యం న్యూస్ ) : నిర్మల్ జిల్లా కేంద్రంలో గౌడజన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ జిల్లా ముఖ్య నాయకుల సమావేశం జిల్లా అధ్యక్షులు గోపిగౌడ్ అధ్యక్షతన జరిగింది. ఈసమావేశానికి ముఖ్య అతిథిగా తెలంగాణ గౌడ సంఘాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ , మోకుదెబ్బ అధ్యక్షులు అమరవేణి నర్సాగౌడ్ పాల్గొని మాట్లాడుతూ ఇటీవల హైదరాబాద్ లో జరిగిన కల్తీ కల్లు మరణాల పేద ప్రజల కుటుంబాలకు గౌడ సంఘాలుగా ప్రగాఢ సంతాపం, సానుభూతిని తెలియజేస్తున్నాం అన్నారు. కల్తీ కల్లుకు భాద్యులైన వారిపైన కఠిన చర్యలు తీసుకోవాలి అన్నారు. మృతి చెందిన పేద ప్రజల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ50 లక్షల నష్టపరిహారం రాష్ట్ర ప్రభుత్వం చెల్లించి వారిని ఆదుకోవాలని కోరారు. తరతరాల నుండి కల్లు గీత వృత్తిని నమ్ముకొని జీవిస్తున్న గౌడ కులస్తుల పైన ఎక్కడో ఒక్కదగ్గర జరిగిన సంఘటనను అడ్డం పెట్టుకొని రాష్ట్ర వ్యాప్తంగా అబ్కారి, పోలీస్ శాఖల ఆధ్వర్యంలో కల్లు షాపులపై, గౌడ కులస్తుల పై దాడులు చేస్తూ అక్రమ కేసులు పెడుతూ వేదించడం సరైంది కాదన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో తాటి, ఈత చెట్లు ఎక్కి జీవనాన్ని కొనసాగిస్తున్న వారిని సైతం వేధిస్తున్నారు అన్నారు. గౌడ కులస్తులను రాజకీయంగా ఎదుగకుండా వారి ఆర్థిక ములాలపై దెబ్బతీస్తూ లిక్కర్ లాబీకి తలొగ్గి కల్లు పై కల్తీ పేరిట మీడియాలో హైటెక్ ప్రచారం చేస్తూ వేధిస్తూ నిషేధించే కుట్రలు చేస్తున్నారన్నారు. ఇలాంటి దాడులను వెంటనే అపాలని లేని యెడల తెలంగాణ గౌడ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చెపడుతాము అన్నారు. కల్లు గీత వృత్తిని మత్తు పనియాల జాబితా నుండి తొలగించి గీత కార్పొరేషన్ కు నూతన కార్యవర్గన్ని నియమించి 5, వేల కోట్ల రూపాయల నిధులను కేటాయించి వృత్తిని ఆధునీకరించాలి అన్నారు. కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికల ముందు గౌడ కులస్తులకు ఇచ్చిన హామీలు రాష్ట్ర వ్యాప్తంగా పెడింగ్ లో ఉన్న ప్రమాద భీమకు నిధులు కేటాయించి ఆదుకోవాలని జనగామ జిల్లాకు పాపన్న జనగామ జిల్లాగా మార్చాలని ట్యాంక్ బండ్ పై పాపన్న గౌడ్ విగ్రహన్ని వెంటనే ఏర్పాటు చేయాలని కొకపేటలో గౌడ ఆత్మీయ భవన నిర్మాణ పనులను వెంటనే చేపట్టి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేసి గౌడ కులస్తులను ఆదుకోవాలి అన్నారు. దాడులను ఆపకుంటే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో గౌడ కులస్తుల అగ్రహానికి గురికాక తప్పదు అన్నారు. ఈ కార్యక్రమంలో మోకుదెబ్బ రాష్ట్ర కమిటీ సభ్యులు పడాల రాజేందర్ గౌడ్, కొండ బాల గౌడ్, తీగేల వెంకట్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి శివ్వొల్ల రవీందర్ గౌడ్, జిల్లా నాయకులు పి. శ్రీనివాస్ గౌడ్ , టి. శ్రీనివాస్ గౌడ్ , గడ్డం మహేందర్ గౌడ్ , కొండ రాజేశ్వర్ గౌడ్, కొండ మురళి గౌడ్ , దేవేందర్ గౌడ్, అశ్విన్ గౌడ్ జిల్లాలోని మండలాల ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రెడ్డి కార్పొరేషన్ కార్యవర్గాన్ని వెంటనే ఏర్పాటు చేయాలి


## ఉమ్మడి జిల్లా అధ్యక్షులు తూము ఇంద్రసేనారెడ్డి




పాలమూరు జులై 20 (సాక్ష్యం న్యూస్) : పాలమూరు రెడ్డి సేవా సమితి ఉమ్మడి జిల్లా ఆధ్వర్యంలో ఆదివారం రాజా బహదూర్ రెడ్డి కన్వెన్షన్ సెంటర్ నందు నిర్వహించిన కార్యవర్గ సమావేశాన్ని అధ్యక్షులు తూము ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా విచ్చేసిన అన్ని జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు ఈ కార్యక్రమానికి హాజరైనారు. ఈ సందర్భంగా తూము ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత ముఖ్యమంత్రి గతంలో ప్రకటించిన విధంగా పేద రెడ్ల అభ్యున్నతి కొరకు రెడ్డి కార్పొరేషన్ కు చట్టబద్ధత కల్పించి, కార్యవర్గాన్ని వెంటనే ఏర్పాటు చేయాలని అలాగే రెండు వేల కోట్ల రూపాయలలతో నిధులు కేటాయించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అలాగే కేంద్ర రాష్ట్ర స్థాయిలో నిర్వహించే అన్ని విద్య ఉద్యోగ నియామకాల్లో ఈడబ్ల్యూఎస్ పథకాన్ని సంపూర్ణంగా అమలుపరచాలని కోరారు. తమ సంస్థ ద్వారా చదువులో ముందంజలో ఉన్న పేద విద్యార్థులకు ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్నామని అలాగే వివిధ ప్రమాదాల్లో గాయపడిన పేద రెడ్లకు వైద్య సహాయం కొరకు ఆర్థిక సహాయాన్ని కూడా అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి వేపూరు రాజేందర్ రెడ్డి, కోశాధికారి మల్లు నరసింహారెడ్డి,సహాధ్యక్షులు పసుల ధనంజయ రెడ్డి, ఉపాధ్యక్షులు వెంకట్రాంరెడ్డి, ప్రచార కార్యదర్శి ఎన్. సురేందర్ రెడ్డి, కార్యదర్శి కోటేశ్వర్ రెడ్డి, పరమేశ్వర రెడ్డి,నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు దొడ్ల నారాయణరెడ్డి, నారాయణపేట అధ్యక్ష కార్యదర్శులు వెంకట్రాంరెడ్డి , వెంకటరెడ్డి, కొడంగల్ నియోజకవర్గం అధ్యక్షులు దశరథ రెడ్డి, కల్వకుర్తి నియోజకవర్గ కార్యదర్శి అరవింద్ రెడ్డి, శేఖర్ రెడ్డి, తిరుపతిరెడ్డి,వనపర్తి మేగారెడ్డి , జయపాల్ రెడ్డి,మల్లారెడ్డి ,శ్రీధర్ రెడ్డి, పట్టణ మహిళా విభాగం అధ్యక్ష కార్యదర్శులు మల్లు సరస్వతి స్వరూప పాల్గొన్నారు.

# అమ్మ నీకు బోనమే! పోచమ్మ తల్లి నీకు బోనమే!

## పిఎంజి, పిఎన్జి యువసేన ఆధ్వర్యంలో వైభవంగా బోనాలు





సాక్ష్యం న్యూస్ ,శివంపేట. శివంపేట మండల కేంద్రంలోని శివంపేట గ్రామ దేవత అయిన పోచమ్మ తల్లికి మరియు ముత్యాలమ్మ తల్లికి భక్తిశ్రద్ధలతో గ్రామంలోని పీఎంజి యువసేన సభ్యుల ఆధ్వర్యంలో మరియు పిఎన్ జి యువసేన సభ్యుల ఆధ్వర్యంలో మహిళలు బోనాలు పండుగను ఘనంగా జరుపుకున్నారు. పోతరాజుల వేషధారణ విన్యాసాలు ఆకట్టుకున్నాయి. శివసత్తుల పూనకాలతో నృత్యాలు చేస్తూ అమ్మవారికి బోనాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో పీఎంజి యువసేన సభ్యులు మరియు పిఎన్ జి యువసేన సభ్యులు మరియు శివంపేట మహిళా మణులు, గ్రామస్తులు, పోచమ్మ తల్లి బోనాల కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంతోనే ఇందిరమ్మ ఇండ్లు సాధ్యం

## – బొమ్మెర గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల భూమి పూజ సంబరాలు అంబరాన్ని అంటిన వేళ



జనగామ జిల్లా బ్యూరో సాక్ష్యం న్యూస్: పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి టిపిసిసి ఉపాధ్యక్షురాలు పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఆదేశాలతో ఆదివారం రోజున బమ్మెర గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు ముగ్గు భూమి పూజ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కొడకండ్ల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ రాపాక సత్యనారాయణ గారు పాలకుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ గిరగాని కుమారస్వామి గౌడ్ మండల బీసీ సేల్ అధ్యక్షులు బైకాని ఐలేష్ యాదవ్ ఎస్టీ సెల్ అధ్యక్షులు లౌడియా భాస్కర్ తాజా మాజీ సర్పంచ్ జలగం నాగభూషణం గ్రామ పార్టీ అధ్యక్షులు బత్తిని సురేష్ గౌడ్ పార్టీ కార్యదర్శి వంగాల అశోక్ పార్టీ సీనియర్ నాయకులు పెందుట వెంకటాచారి సుడిగాల సోమయ్య సుడిగెల యాకన్న గోల ఐలయ్య సుగురు సోమయ్య బత్తిని అశోక్ గౌడ్ దొంతరబోయిన వెంకన్న మాదరాజు యాకన్న గాదరి యాదగిరి గాదే రామచంద్ర గాదే ఎల్లమ్మ నాందేటి ఎల్లయ్య జీడి అంజి మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పాలకుర్తికి మినీ స్టేడియం మంజూరు చేసేలా సీఎం హామీ



జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్: పాలకుర్తి నియోజకవర్గానికి మినీ స్టేడియం మంజూరు చేసేలా సీఎం రేవంత్ రెడ్డి పాలకుర్తి శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి గారికి హామీ. రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారిని హైదరాబాద్‌లోని అధికారిక నివాసంలో పాలకుర్తి శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమాలపై ముఖ్యమంత్రి గారితో విశేషంగా చర్చించారు.. ప్రత్యేకంగా పాలకుర్తి నియోజకవర్గానికి మినీ స్టేడియం ఏర్పాటు కావాలన్న అభ్యర్థనను సీఎం గారి దృష్టికి తీసుకెళ్లిన ఎమ్మెల్యే పాలకుర్తి నియోజకవర్గం లో యువత ఎక్కువగా ఉన్నందున, అది స్థానిక యువత కోసం, క్రీడా అభివృద్ధి కోసం ఎంతో అవసరమని వివరించారు. దీనిపై వెంటనే సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ం "తక్షణమే మంజూరు చేస్తాను అంటూ హామీ ఇచ్చారు.. ఈ సందర్భంగా సీఎం గారి స్పందనపై హర్షం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే శ్రీమతి యశస్విని రెడ్డి పాలకుర్తి ప్రజల తరపున ముఖ్యమంత్రి గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఇది మా నియోజకవర్గానికి ఎంతో ప్రోత్సాహాన్నిచ్చే ముందడుగు" అని పేర్కొన్నారు..

## సుభాష్ యూత్ ఆధ్వర్యంలో

# అమ్మవారికి మొక్కులు చెల్లించిన గ్రూపు సభ్యులు



మెట్ పల్లి( సాక్ష్యం న్యూస్) ఆషాఢమాస బోనాల సందర్భంగా మెటుపల్లి పట్టణ శివారులోని మహాలక్ష్మి అమ్మవారికి సుభాష్ యూత్ సభ్యులు మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా గ్రూపు సభ్యులు మాట్లాడుతూ మెటుపల్లి పట్టణ మరియు చుట్టూ ప్రక్కల అన్ని గ్రామాల ప్రజలందరూ చల్లగా ఉండాలని సకాలంలో వర్షాలు సమృద్ధిగా కూరవాలని ప్రజలందరు పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని ఆయురారోగ్యాలతో అష్టఐశ్వర్యాలతో ఉండాలని కోరుకొని మొక్కులు చెల్లించారు. ఈ కార్యక్రమంలో బొడ్ల గౌతమ్, జెట్టి రూపేష్, బొడ్ల అనిల్, సంగు ప్రతాప్, బొడ్ల సాగర్,శివ, తిలోక్, సాయి ప్రసాద్, సాయి కిరణ్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

# వెల్టూరు గ్రామంలో పార్వతీ పరమేశ్వర కళ్యాణ్ ఉత్సవాలు





సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్ సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలం ఆదివారం రోజున వెల్టూరు గ్రామంలో వైభవంగా ఎంతో శ్రద్ధా భక్తిలతో నిర్వహించిన పార్వతి దేవి, శివలింగం నందీశ్వర సుబ్రహ్మణ్యస్వామి, దత్తాత్రేయ స్వామి లక్ష్మీ గణపతి ,సరస్వతి దేవతల విగ్రహ ప్రతిష్ట జరిగి 41 రోజులు మండల దీక్ష జరిగిన సందర్భంగా స్వస్తిశ్రీ విశ్వావసు నామ సంర ఆషాడమాస బదశమి ఆదివారము తేదీ :20 -7 -2025, రోజున పార్వతీ పరమేశ్వర దేవాలయం నందు పూజ్య శ్రీ షఠస్థల బ్రహ్మ 108 శ్రీశ్రీశ్రీ శివయోగి శివాచార్య మహా స్వాముల ఆధ్వర్యంలో విశేషంగా 108 జంటలతో మహావైభవంగా పరమేశ్వరుడికి ఎంతో ప్రీతికరమైన విశేషమైన లక్ష బిల్వార్చన కార్యక్రమం మరియు శివపార్వతుల కళ్యాణం నిర్వహించడం జరుగుతున్నది. కావున ఇట్టి ఈ మహా మహిమాన్వితమైన కార్యక్రమాలలో భక్తులు, దంపతులు అధిక సంఖ్యలో పాల్గొని పార్వతీ పరమేశ్వరుల ఆశీస్సులు పొందాలని కోరుకుంటున్నాము. అదేవిధంగా ఈ 41 రోజుల పూజ కార్యక్రమంలో పాల్గొన్న దంపతులకి మరియు ఆలయ అభివృద్ధికి ధన కనక వస్తు రూపేనా సహకరించిన దాతలకి మరియు గ్రామ ప్రజలందరికీ పార్వతీ పరమేశ్వరులు ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటు మరియు గ్రామ ప్రజలందరూ కూడా ఈ కళ్యాణ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## న్యూ బోధి పాఠశాల యందు బోనాల పండుగ సందర్భంగా

# సాంస్కృతిక కార్యక్రమాల్లో విద్యార్థిని విద్యార్థులు










సాక్ష్యం న్యూస్ సదాశివపేట సంగారెడ్డి జిల్లా సంగారెడ్డి పట్టణంలో ఆషాడ మాసం బోనాల పండుగ వేడుకలు పురస్కరించుకొని స్థానిక భవాని మందిరం గల న్యూ బోధి పాఠశాల యందు బోనాల పండుగ సందర్భంగా వివిధ సాంస్కృతిక కార్యక్రమాల లో విద్యార్థులు వేషాధారణ లో అందరిని అలరించాయి ఇందులో భాగంగా పోతురాజు బోనాలు వివిధ కార్యక్రమాలతో వేషధారణలో చిన్నారులు విద్యార్థులు పండుగ ప్రాముఖ్యతను చాటారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు లింగయ్య తల్లిదండ్రులు పాఠశాల సిబ్బంది కె రవికుమార్ అనిత ప్రతీక మౌనిక రోజా శ్వేత ఉపాధ్యాయులు విద్యార్థులు పాటలు పాడుతూ నృత్యాలు చేస్తూ అంగరంగ వైభవంగా కార్యక్రమంలో పాల్గొన్నరు.

# రిజర్వేషన్ల పేరుతో బిసిలను మోసంచేస్తున్న ప్రభుత్వం

## – పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



గీసుగొండ జులై 20 (సాక్ష్యం న్యూస్ ) : రిజర్వేషన్ల పేరుతో బిసిలను మోసంచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తున్నదని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. ఆదివారం గీసుగొండ మండలం ఊకల్ క్రాస్ సమీపంలోని ఎస్ఎస్ గార్డెన్స్ లో గీసుగొండ ,సంగెం మండలాల బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తలతో విస్తృతస్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి పాలనకు పతనం మొదలైందని, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తరిమికొట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. తెలంగాణ తొలిసీఎం కేసీఆర్ పదేండ్ల పాలనలో దేశానికే ఆదర్శంగా రాష్ట్రాన్ని నిలబెట్టారని అన్నారు. కేసీఆర్‌ను, ఆయన కుటుంబాన్ని తిట్టందే రేవంత్‌కు పూట గడవదన్నారు. ఆరు గ్యారెంటీలు, 420 హామీలను అమలు చేసే దమ్ము లేకనే కేసీఆర్‌పై అక్కసుతో రేవంత్‌రెడ్డి నిత్యం నోరు పారేసుకుంటున్నారని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలైన రూ. 2 లక్షల రుణమాఫీ,వడ్లకు బోనస్ ఏమైందన్నారు. రైతులకు బీమా సౌకర్యం కూడా కల్పించడం లేదు.పింఛన్ రూ. 4వేలకు పెంపు, ఆడబిడ్డలకు స్కూటీలు, మహిళలకు రూ.2,500 హామీలు ఎటుపోయాయని ప్రశ్నించారు.వ్యసాయానికి ఎరువులు అందివ్వలేని చేతగాని ప్రభుత్వం అని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమనే విషయాన్ని ప్రజలకు తెలియజేయాలి. వచ్చే ఎన్నికల్లో కలిసికట్టుగా పనిచేయాలి.పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గీసుగొండ, సంగెం మండలాల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆషాడ మాసం బోనాల పండుగ సందర్భంగా

# పలు దేవలయాలను సందర్శించుకున్న ఎమ్మెల్యే, కార్పొరేటర్లు



మల్కాజ్ గిరి జూలై 20 (సాక్ష్యం న్యూస్) ఆషాడ మాసం బోనాల పండుగ సందర్బంగా మల్కాజ్ గిరి నియోజకవర్గం లోని పలు ఆలయలలో మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి, వెంకటాపురం కార్పొరేటర్ సబితా అనిల్ కిషోర్, బిఆర్ఎస్ నాయకులతో కలిసి అమ్మవార్ల బోనాల జాతరలలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి దర్శనం చేసుకున్నారు. అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి ముత్యం రెడ్డి నగర్ లోని మైసమ్మ తల్లికి ఒడి బియ్యం సమర్పించు కున్నారు. వెంకటాపురం డివిజన్ కార్పొరేటర్ సబిత అనిల్ కిషోర్ వెంకటాపురం డివిజన్లోని యాదమ్మ నగర్, మారుతి నగర్, భాష నగర్, అంబేద్కర్ నగర్, ఇందిరానగర్ లోని దేవాలయాలను సందర్శించుకుని తీర్థ ప్రసాదములు స్వీకరించారు.

### ఆషాడ మాసం బోనాల పండుగ

## సందర్భంగా పలు ఆలయాలను సందర్శించిన కార్పొరేటర్



**అల్వాల్ సర్కిల్ జులై 20 (సాక్ష్యం న్యూస్)** ఆషాడ మాసం బోనాల పర్వదినాన్ని పురస్కరించుకొని మచ్చబోల్లారం, హరిజన బస్తీ, బోడ్రాయి, అలాగే ప్రముఖ "సెవెన్ టెంపుల్స్" సహా డివిజన్ 133 లోని పలు ఆలయాలను దర్శించుకునే అవకాశం నాకు కలిగిందని కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్ అన్నారు . ఈ సందర్భంగా అమ్మవారి ఆశీస్సులు తీసుకుంటూ ప్రజల అందరి ఆరోగ్యం, సుఖసంతోషాలు, శ్రేయస్సు కోసం ప్రార్థనలు చేశారు. ఆలయ కమిటీల సభ్యులు, కాలనీ సంఘాల ప్రతినిధులు, భక్తులు పెద్దఎత్తున పాల్గొని ఉత్సాహభరితంగా కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఇలాంటి పండుగలు మన సంస్కృతి గొప్పదనాన్ని తెలియజేస్తాయి, మనం కలిసి ఎదుగాలని గుర్తు చేస్తాయి. అందరికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. అమ్మవారి దీవెనలు మనందరినీ శాంతి, ఐక్యత, అభివృద్ధి మార్గంలో నడిపించాలని కోరుకునని తెలియజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బస్తీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆధ్వర్యంలో సుదర్శన క్రియ



**చిట్యాల జులై 20 (సాక్ష్యం)బీ** యోగా ప్రాణామాయం ధ్యానం సుదర్శన క్రియ వల్ల రోగ నిరోధక శక్తి పెరుగుతుందని కొత్త శక్తి ఆవిర్భవిస్తుందని నిద్ర నాణ్యత కూడా పెరుగుతుందని ఆలోచన విధానం మారుతుందని ది ఆర్ట్ ఆఫ్ లివింగ్ శ్రీనివాసరావు గురూజీ అన్నారు.ది ఆర్ట్ ఆఫ్ లివింగ్ జిల్లా కోఆర్డినేటర్ పల్లపు బుద్ధుడు సారథ్యంలో చిట్యాల లోని ముప్పు మల్లారెడ్డి ఫంక్షన్ హాల్ లో గుత్తా వెంకట్ రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ తెలంగాణ రాష్ట్ర డైరీ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి సహకారంతో మూడవరోజు ఆదివారం నాడు పద్మ సాధన,మెడిటేషన్, సుదర్శన క్రియ శిక్షణ తరగతులకు హాజరై మాట్లాడుతూ బ్రీతింగ్ టెక్నిక్స్ మరియు సోహం సోహం అనే ప్రక్రియ ద్వారా మనలోని చెడును ప్రారదోలి మన శరీరం మనసు ఏకమయ్యే విధంగా చాలా మంచి గా పాజిటివ్ గా ఆలోచించే విధంగా పదిమందికి సేవ చేసే విధంగా జ్ఞానాన్ని అందించే విధంగా ఈ సుదర్శన క్రియ సాధన ద్వారా ముందుకెళ్లొచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల అభ్యున్నతి కోసమే ప్రజా ప్రభుత్వం పనిచేస్తుంది: ఎమ్మెల్యే వేముల వీరేశం

### - ప్రతి లబ్ధిదారునికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు - ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు శంకుస్థాపన







**చిట్యాల జులై 20(సాక్ష్యం** అర్హులైన ప్రతి పేదలకు ఇందిరమ్మ ఇండ్లు కేటాయిస్తామని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు.గురువారం చిట్యాల మండలంలోని పెద్ద కపర్తి, ఆరెగూడెం, చిన్నకాపర్తి, బోయ గుబ్బ, పిట్టంపల్లి, వెలిమినేడు, గుండ్రాంపల్లి గ్రామాలలో లబ్ధిదారులకి మంజూర్కైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి మాట్లాడారు. ప్రజా ప్రభుత్వంలో ప్రతి పేదలకు సంక్షేమ పథకాలను అందించేందుకు కృషి చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తుందని ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన ప్రతి ఒక్కరు త్వరగా ఇంటి నిర్మాణపనులను ప్రారంభించాలని అన్నారు.మొదటి దశలో ఇండ్లు మంజూరు కానీ వారికి రెండవ దశలో మంజూరు చేస్తానని అన్నారు.ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించినం పేదలకు 200 యునిట్ ల వరకు ఉచితంగా కరెంట్ ఇస్తున్నాం,500 గ్యాస్ సిలిండర్, రైతు భరోసా,ఇప్పుడు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నాం. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని మీ గ్రామాలని మరింత అభివృద్ధి చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా పింఛన్ లు,ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేయాలని పలువురు ప్రజలు ఎమ్మెల్యే ని కోరగా స్పందించిన ఎమ్మెల్యే పూర్తి వివరాలు తీసుకుని సమస్యలు పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డిసిసిబి ఉమ్మడి నల్లగొండ జిల్లా వైస్ చైర్మన్ ఏసిరెడ్డి దయాకర్ రెడ్డి, ఎంపీడీవో ఎస్పీ జయలక్ష్మి, ఎంపీఓ సత్యనారాయణ, నాయకులు పోకల దేవదాస్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీనరసింహ, కంచర్ల వెంకట్ రెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ కాటం వెంకటేశం, జనగాం రవీందర్ గౌడ్, వేలిమినేడు పిఎసిఎస్ వైస్ చైర్మన్ బొంతల అంజిరెడ్డి, అంతటి నరసింహ గౌడ్,అంతటి వెంకటేష్ గౌడ్,కొంపెల్లి వెంకటరెడ్డి,ఎద్దులపూరి కృష్ణ,మార్కెట్ కమిటీ డైరెక్టర్ కోనేటి యాదగిరి,పల్లపు బుద్ధుడు,బట్టు ఐలేష్,అద్దెల లింగారెడ్డి,దేశబోయిన మల్లమ్మ,సుర్కంటి సత్తిరెడ్డి,గోలి గణేష్,దేశ బోయిన లింగస్వామి, నమ్ముల విజయ్,నీలకంఠ నరేష్,బొబ్బలి రాంరెడ్డి, దోర్నాల రామచంద్రం,నాగంపల్లి కిషోర్, తెల్సూరి సైదులు,బోయపల్లి వెంకన్న, కొసనం అశోక్,పెరికె శంకరయ్య,పంచాయతీ సెక్రటరీలు పలువురు నాయకులు,లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులు సంఘటితంగా ఉండాలి: జిట్టా నగేష్



**చిట్యాల జూలై 20(సాక్ష్యం)** హక్కులు సాధించాలంటే కార్మికులు సంఘటితంగా ఉండాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ అన్నారు. చిట్యాల మండల కేంద్రంలో ఆదివారం నాడు జరిగిన ది క్లాత్ అండ్ రెడీమేడ్ షాప్స్ వర్కర్స్( సిఐటియు)యూనియన్ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు ఎనిమిది గంటల పని దినాలను 12గంటల పని దినాలుగా తీసుకురావడం కోసం పోటీ పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. యాజమాన్యాలకి అనుకూలంగా, కార్మికులకు వ్యతిరేకంగా పాలకపక్షాలు వ్యవహరించడం ఇబ్బందికరమని అన్నారు. అనంతరం యూనియన్ నూతన కమిటీని ఎంపిక చేయడం జరిగింది. యూనియన్ నూతన అధ్యక్షులుగా షేక్ అఫ్జల్, ప్రధాన కార్యదర్శిగా పాలకూరి వెంకన్న, ఉపాధ్యక్షులుగా మహ్మద్ సయ్యద్ ,సహాయ కార్యదర్శిగా వీరబొమ్ము సతీష్,కోశాధికారిగా కళ్లెం మోహన్ రెడ్డి, కార్యవర్గ సభ్యులుగా మంచన రాకేష్, భాగం బద్రీనాథ్, కడారి వెంకన్న ,మట్టిపల్లి శ్రీను, కొండే కృష్ణ ,గోదాల దానయ్య ,పొట్ట పత్ని హరీష్, కడారి రఘు, కొత్తూరు రమేష్ తదితరులను ఏకగ్రీవంగా ఎంపిక చేసినట్లు తెలిపారు.

## గంజాయి మత్తులో హత్యలు చేస్తున్నారు?

### - కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్



**సిద్ధిపేట జులై 20(సాక్ష్యం)** సిద్ధిపేటలో గంజాయి రవాణాను అరికట్టేలా పోలీసులు చర్యలు తీసుకోవాలని సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ అన్నారు. సిద్ధిపేటలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకు చెందిన మహిళను అతని అల్లుడు ఇన్సూరెన్స్ డబ్బుల కోసం కారుతో గుద్ది హత్య చేయడంతో కుటుంబం సభ్యులు 26 రోజులు ఉన్న పసిపిల్లతో వీధిన పడటంతో సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ 10 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ మాట్లాడుతూ సిద్ధిపేటలో గంజాయి మత్తుకు జల్సాలకు అలవాటు పడిన కొందరు మానవత్వం మరిచి హత్యలు చేస్తున్నారు అని అన్నారు. డబ్బుల కోసం అతను మార్చిన అల్లుడు జైలుకు వెళ్లడంతో కుటుంబం వీధిన పడిందని అన్నారు. విషయం తెలుసుకొని ఆ కుటుంబానికి ఆర్థికంగా చేయూతను పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో అందించాను అని అన్నారు. హత్య చేయడంతో నేరస్థుడు జైలుకు వెళ్లాడని ఆయన భార్య మాత్రం 21 రోజుల పసిపిల్లతో దిక్కుతోచని స్థితిలో ఉంది అని అన్నారు. నేరం చేసే వారి పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుంది అని అతను చేసిన నేరానికి కుటుంబ సభ్యులు ఇబ్బందులు పడుతున్నారు అని అన్నారు. ఆ కుటుంబానికి మరింత న్యాయం చేసేందుకు విషయాన్ని జిల్లా ఇన్చార్జి మంత్రి వివేక్ దృష్టికి తీసుకువెళ్లి న్యాయం చేసేందుకు కృషి చేస్తా అని అన్నారు. మరోసారి నేరం చేయాలంటే భయపడేలా పోలీసులు కఠినంగా వ్యవహరించాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఆలకుంట మహేందర్ సిద్ధిపేట పట్టణ ప్రధాన కార్యదర్శి గ్యాదారి మధు యువజన పట్టణ అధ్యక్షులు గయాజుద్దీన పాల్గొన్నారు.

# వైభవంగా ఆషాడ బోనాలు

### - ఆకట్టుకున్న జోగిని అంజలి బోనం





**కొల్చారం జూలై 20 (సాక్ష్యం)** తల్లి దుర్గమ్మ, పోచమ్మ మమ్మలి చల్లగా కాపాడాలంటూ బోనాల పండుగను మండల కేంద్రం కొల్చారంలో అదివారం వైభవంగా భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఆషాడ మాసం పురస్కరించుకొని జోగిని అంజలి తీసిన బోనం అందరిని ఆకట్టుకుంది. అంజలి గ్రామ చౌరస్తా వద్ద చేసిన నృత్యం యువతను ఉర్రుత లూగించింది. శివశక్తులు పూనకాలు, పోతరాజుల విన్యాసాలతో బోనాలను ఊరేగింపుగా స్థానిక శివాలయం నుండి ప్రధాన విధుల గుండా గ్రామ చివరి లోని దుర్గమ్మ, పోచమ్మ ల ఆలయానికి వెళ్లి అమ్మవారికి భక్తిశ్రద్ధలతో బోనాలను సమర్పించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ ఆషాఢమా సంలో జరిగే బోనాల ఉత్సవాలు పూర్వకాలంలో వర్షాకాలం అరంభంలో వచ్చే కలరా, అతిసారం తదితర వ్యాధులు ప్రజల కుండా వేపాకు, పసుపు కుంకుమలతో అమ్మవారిని పూజించే సంప్రదాయం ఉందని తెలిపారు.ఇలాంటి పండుగ గ్రామంలో జరపడంతో ప్రజలకు మన సంస్కృతి, సంప్రదాయాలను తెలియజేసే వాళ్లం అవుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్సై లక్ష్మి రెడ్డి, మాజీ సర్పంచ్ రాజాగౌడ్, చైర్మన్ నాగురి మనోహర్ కుమ్మరి నాగరాజు,సంఘమేశ్వర్, దేవన్నగారి శేఖర్, రాజిరెడ్డి యాదగిరి, , నాగేందర్, రామకృష్ణ గౌడ్, అశోక్ గౌడ్,మాజీ ఉప సర్పంచ్ , చెన్నయ్య, వై కృష్ణ ,చిన్న రాములు,పీసీ లు కృష్ణ,శంకర్ రావు, గ్యాస్ కృష్ణ, వెంకటెష్, దుర్గ ప్రసాద్ గౌడ్, సంజీవరావు, సంతోష్, సత్యనారాయణ,ఆంజనేయు లు, కిష్టయ్య, బూమయ్య, కిరణ్ గౌడ్, నాగరాజు, అనంతరాజ్, యువకులు, భూమేష్, రాజేందర్ గౌడ్, సంతు, సాకేత్, కార్తీక్, దీక్షిత్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రేగోడులో పోచమ్మ భూ లక్ష్మమ్మకు బోనాల పండుగ



**రేగోడ్: జూలై 20: (సాక్ష్యం)** మండల కేంద్రమైన రేగోడ్ లోఘనంగా బోనాల పండుగను వర్షాలు బాగా కురవాలని పంటలు బాగా పండాలని గ్రామం మొత్తం సుభిక్షంగా ఉండాలని గ్రామస్తులు ఆధ్వర్యంలో బోనాల పండుగను నిర్వహించడం జరిగింది అనంతరం మాజీ ఎంపిటిసి మన్నె నరేందర్ ఆధ్వర్యంలో అన్నదాన వితరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్ కరణం నాగేంద్రరావు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శంకరప్ప మండల డీలర్ల సంఘం అధ్యక్షుడు కుమ్మరి ప్రభాకర్ పార్టీ సీనియర్ నాయకులు శివకుమార్ పుట్టి దుర్గయ్య లాలప్ప దశరథ్ అశోక్ రమేష్ తదితరులు పాల్గొన్నారు

### తునికి నల్ల పోచమ్మ అమ్మవారిని

## దర్శించుకున్న న్యాయమూర్తి హేమలత



**కౌడిపల్లి 20(సాక్ష్యం)** మెదక్ జిల్లా కౌడిపల్లి మండలం తునికి శ్రీ నల్ల పోచమ్మ అమ్మవారిని నర్సాపూర్ న్యాయమూర్తి హేమలత కుటుంబ సమేతంగా దర్శించుకుని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు దేవాలయ ఈ.ఓ. రంగారావు గ్రామ పెద్దలు ఘనంగా వేదమంత్రాలతో స్వాగతం పలికారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ అమ్మవారి దేవస్థానాన్ని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో పాడి పంటలతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఆ భగవంతుని కోరుకుంటూ, ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది, దేవస్థాన ఈ.ఓ. ను అడిగి న్యాయమూర్తి దేవస్థానానికి చెందిన చరిత్రను, ఆచారాలను తెలుసుకోవడం జరిగింది, దేవస్థానం సమీపంలో సంప్రదాయబద్ధంగా కొనసాగుతున్న ఆచారాలను తిలకించి సంతోషం వ్యక్తం చేయడం జరిగింది.అత్యంత ప్రతిష్టాత్మకమైన దేవస్థానాన్ని సందర్శించుకోవడం సంతోషం వ్యక్తం చేస్తూ, దేవస్థాన నిర్వహణకు ప్రత్యేక అభినందనలు తెలియడం జరిగింది. ఈ కార్యక్రమంలో కౌడిపల్లి ఎస్.ఐ. రంజిత్ కుమార్, కోర్టు కానిస్టేబుల్ దిలీప్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొనడం జరిగింది.

### నిజాంపూర్ గ్రామంలో అంగరంగ వైభవంగా దుర్గా భవాని మాత జాతర







**సాక్ష్యం న్యూస్ సదాశివపేట** సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలం నిజాంపూర్ గ్రామంలో తేది 20 7 2025.ఆదివారం నాడు ఆషాడ మాసం బోనాల పండుగ పురస్కరించుకొని దుర్గా భవాని మాత జాతర అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. అమ్మవారికి మొక్కులు తీర్చుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారికి చల్లంగా చూడమని కోరుకుంటూ ఆశీర్వాదం పొందారు.నిజాంపూర్ గ్రామం ప్రజలు భక్తులు మహిళలు మరియు చుట్టుపక్కల గ్రామ ప్రజలు భక్తులు మహిళలు చిన్నారులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

### రోడ్ల పై పశువులు.. వాహనాదారుల తిప్పలు



**మెట్ పల్లి (సాక్ష్యం న్యూస్)** పట్టణంలోని రోడ్లమీద పశువులు తిరగడం అనేది ఒక సాధారణ సమస్యగా మారింది. పశువులు రోడ్డు పై అడ్డంగా ఉండడంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడుతోంది. ఈ నేపథ్యంలో పశువులు యజమానులు వాటిని రోడ్డుపైకి వదిలి వేయడంతో పాదాచారులు సైతం ఇబ్బంది పడుతున్నారు. కాగా ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి, చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు.

### కర్బుజా కాయ మీద బోనం

## అమ్మవారి అద్భుత చిత్రం

భక్తితో చిత్రించిన రామకోటి రామరాజు
- అమ్మదయ ఉంటే అన్ని ఉన్నట్టే



**గజ్వేల్ జులై 20(సాక్ష్యం)** ఆషాడ మాసం చివరి ఆదివారం సందర్భంగా కర్బుజా కాయ మీద ఒక వైపు బోనం, మరో వైపు అమ్మ వారి అద్భుత చిత్రాన్ని భక్తితో తన కళా నైపుణ్యాన్ని ఉపయోగించి చిత్రించి ఆవిష్కరించి తన భక్తిని చాటుకున్నారు సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం సేవా సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఊరు వాడా జరుపుకునే వేడుక అమ్మవారికి బోనం సమర్పించే పండుగే బోనాల పండుగ అన్నారు. అమ్మ వారి ఆశీస్సులు అందరిపై ఉండాలన్నారు. భగంతునికి మించిన సేవా ప్రపంచంలో మరొకటి లేదని గత 30 సంవత్సరాలనుండి అనేక చిత్రాలను చిత్రిస్తున్ననన్నారు.



# వైభవ్ సూర్యవంశీపై కోహ్లీ ఫ్యాన్స్ ఆగ్రహం..



టీమిండియా అండర్-19 జట్టు ప్రస్తుతం ఇంగ్లాండ్ పర్యటనలో ఉంది. యువ ఆటగాడు వైభవ్ సూర్యవంశీ తన ప్రదర్శనతో అందరి దృష్టిని ఆకర్షించాడు. వన్డే సిరీస్‌లో అద్భుతమైన సెంచరీ సాధించి, టెస్ట్‌లోనూ మంచి ఫామ్ కనబరచినప్పటికీ, వైభవ్ ఇప్పుడు సోషల్ మీడియాలో చర్చకు కారణమయ్యాడు. అయితే ఈ సారి అతని ఆట కాదు.. వైభవ్ ధరించిన జెర్సీనే వివాదానికి దారితీసింది.యూత్ టెస్ట్ మ్యాచ్ సందర్భంగా వైభవ్ సూర్యవంశీ మైదానంలోకి అడుగుపెట్టినప్పుడు వైభవ్ సూర్యవంశీ ధరించిన జెర్సీపై నంబర్ 18 అని ఉంది. యూత్ టెస్ట్ మ్యాచ్‌లో వైభవ్ సూర్యవంశీ జెర్సీ నంబర్ 18 ధరించడం క్రికెట్ అభిమానులలో తీవ్ర ఆగ్రహాన్ని కలిగించింది. ఈ నంబర్ జెర్సీ దిగ్గజ క్రికెటర్ విరాట్ కోహ్లీకి చెందినది కావడమే దీనికి కారణం. విరాట్ కోహ్లీ రిటైర్ అయ్యే వరకు మరెవరూ ఈ నంబర్ జెర్సీ ధరించకూడదని కోహ్లీ ఫ్యాన్స్ తీవ్రంగా మండిపడుతున్నారు. అభిమానులు వైభవ్ 18వ నంబర్ జెర్సీని ధరించడం గమనించగానే.. సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున స్పందనలు వెల్లువెత్తాయి. విరాట్ కోహ్లీ టెస్ట్ క్రికెట్ నుండి రిటైర్ అయిన తర్వాత కూడా, ఈ నంబర్‌ను మరెవరికైనా ఇవ్వడం సరికాదని చాలా మంది యూజర్లు తమ అసంతృప్తిని వ్యక్తం చేశారు. కొంతమంది బీసీసీఐని అప్పీల్ చేస్తూ, విరాట్ టెస్ట్ జెర్సీ నంబర్ 18ని రిటైర్ చేయాలని, తద్వారా భవిష్యత్తులో ఏ ఆటగాడు దీనిని ధరించకుండా చూడాలని అన్నారు. భారత టెస్ట్ క్రికెట్‌లో విరాట్ సాధించిన స్థానాన్ని, దాని గుర్తింపును ఎల్లప్పుడూ అలాగే ఉంచాలని అభిమానులు వాదిస్తున్నారు.విరాట్ కోహ్లీ తన అంతర్జాతీయ కెరీర్ మొత్తం జెర్సీ నంబర్ 18ని ధరిస్తూ ఎన్నో రికార్డులు నెలకొల్పాడు. ఈ నంబర్ కోహ్లీకి ఒక ప్రత్యేక గుర్తింపు. అతను టెస్ట్ క్రికెట్, టీ20ల నుండి రిటైర్ అయినప్పటికీ, వన్డేలలో ఇప్పటికీ చురుకుగా ఉన్నాడు. ఈ నేపథ్యంలో అండర్-19 క్రికెటర్ వైభవ్ అదే నంబర్ జెర్సీ ధరించడం అభిమానులను తీవ్రంగా నిరాశపరిచింది. అయితే, ఈ విషయమై బీసీసీఐ అధికారికంగా స్పందిస్తూ, అండర్-19, ఇండియా '%ూ%' జట్లకు లేదా డొమెస్టిక్ స్థాయి క్రికెట్‌కు జెర్సీ నంబర్లు కేవలం ఆటగాళ్ల అభిరుచిపైనే ఆధారపడి ఉంటాయని వివరించింది. అంతర్జాతీయ స్థాయిలో మాత్రమే జెర్సీ నంబర్లకు ప్రత్యేక గుర్తింపు ఉంటుందని బీసీసీఐ పేర్కొంది. అయినా కానీ, ఇది కోహ్లీ అభిమానులకు సంతోషాన్ని ఇవ్వలేదు. వారు సచిన్ టెండూల్కర్ జెర్సీ నంబర్ 10ని బీసీసీఐ రిటైర్ చేసిన ఉదాహరణను గుర్తు చేస్తున్నారు. సచిన్ అంతర్జాతీయ క్రికెట్ నుండి రిటైర్ అయిన తర్వాత, అతని 10 నంబర్ జెర్సీని మరెవరూ ధరించకుండా బీసీసీఐ గౌరవించింది. అదే విధంగా, కోహ్లీ నంబర్ 18 విషయంలో కూడా అదే గౌరవం ఉండాలని వారు డిమాండ్ చేస్తున్నారు. కోహ్లీ అంతర్జాతీయ క్రికెట్ నుండి పూర్తిగా రిటైర్ అయ్యే వరకు, ఈ నంబర్‌ను మరెవరూ ధరించకూడదని అభిమానులు కోరుకుంటున్నారు.ఇక, 14 ఏళ్ల వయసులోనే వైభవ్ సూర్యవంశీ అద్భుత ప్రతిభ చూపిస్తూ డొమెస్టిక్ స్థాయిలో తనదైన గుర్తింపు తెచ్చుకున్నాడు. ఇంగ్లాండ్‌తో జరిగిన యూత్ వన్డేల్లో ఆకట్టుకున్న అతను యూత్ టెస్ట్‌లో తన సత్తా చాటాడు. అలాగే, బౌలింగ్‌లో రెండు కీలక వికెట్లు తీసి, వికెట్ సాధించిన అతి పిన్న వయస్కుడైన భారత ఆటగాడిగా కూడా రికార్డు సృష్టించాడు. వైభవ్ టాలెంట్‌పై ఎవరికీ సందేహం లేదు. అతను ఒక ఆశాజనకమైన యువ ఆటగాడు. కానీ, కోహ్లీ వారసత్వంతో నాటకీయంగా ముడిపడిన 18 నంబర్ జెర్సీ ధరించడం అవసరమా అనే దానిపై మాత్రం భిన్నాభిప్రాయాలు చెలరేగుతున్నాయి. ఒకవైపు యువ ఆటగాళ్లకు తమకు నచ్చిన జెర్సీ నంబర్లు ధరించే స్వాతంత్ర్యం ఉండాలని వాదిస్తుండగా, మరోవైపు విరాట్ కోహ్లీ వంటి దిగ్గజాలకు గౌరవం ఇవ్వడం ముఖ్యమని కోహ్లీ అభిమానులు వాదిస్తున్నారు.

## యువ స్పిన్నర్ ఫర్హాన్ అహ్మద్ అద్భుతమైన హ్యాట్రిక్

టీ20 బ్లాస్ట్ 2025 లో పాకిస్థాన్ మూలాలున్న 17 ఏళ్ల యువ స్పిన్నర్ ఫర్హాన్ అహ్మద్ అదరగొట్టాడు. లంకాషైర్‌తో జరిగిన మ్యాచ్‌లో అతను అద్భుతమైన హ్యాట్రిక్ తీసి తన జట్టు నాటింగ్‌హామ్‌షైర్‌కు విజయాన్ని అందించాడు. అతని బౌలింగ్‌ను బ్యాట్స్‌మెన్ అర్థం చేసుకోలేకపోయారు. టీ20 క్రికెట్‌లో నాటింగ్‌హామ్‌షైర్ తరఫున హ్యాట్రిక్ తీసిన మొదటి ఆటగాడిగా ఫర్హాన్ నిలిచాడు. లంకాషైర్‌పై ఈ మ్యాచ్‌లో అతను మొత్తం ఐదు వికెట్లు తీసి, తన జట్టుకు 4 వికెట్ల తేడాతో విజయాన్ని అందించాడు. ఇంగ్లాండ్ స్టార్ స్పిన్నర్ రెహాన్ అహ్మద్ కు ఫర్హాన్ తమ్ముడు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన లంకాషైర్ 20 ఓవర్లలో 126 పరుగులకే ఆలౌట్ అయ్యింది. ఫర్హాన్ అహ్మద్ స్పిన్ బంతులు లంకాషైర్ బ్యాట్స్‌మెన్‌లను బాగా ఇబ్బంది పెట్టాయి. లంకాషైర్ ఇన్నింగ్స్ చివరి ఓవర్‌లో ఫర్హాన్ వరుసగా మూడు వికెట్లు తీసి హ్యాట్రిక్ సాధించాడు. ఈ మ్యాచ్‌లో అతను 4 ఓవర్లలో 25 పరుగులు ఇచ్చి ఐదు వికెట్లు పడగొట్టాడు. 127 పరుగుల లక్ష్యాన్ని ఛేదించిన నాటింగ్‌హామ్‌షైర్ 16 ఓవర్లలోనే నాలుగు వికెట్లు కోల్పోయి గెలిచింది. ఆరంభంలో నాటింగ్‌హామ్‌షైర్ 14 పరుగులకే నాలుగు వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడినప్పటికీ, టామ్ మూర్స్ 75 పరుగులతో అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడి జట్టుకు విజయాన్ని అందించాడు. ఫర్హాన్ అహ్మద్ 17 ఏళ్ల యువ స్పిన్నర్. అతను ఇంగ్లాండ్ జట్టు తరఫున ఆడే రెహాన్ అహ్మద్ కి తమ్ముడు. ఫర్హాన్ 2024 అండర్-19 ప్రపంచ కప్‌లో కూడా ఆడాడు. గతేడాది నాటింగ్‌హామ్‌షైర్ తరఫున ఫస్ట్-క్లాస్ క్రికెట్ ఆడిన అతి చిన్న వయసు ఆటగాడిగా, ఒకే మ్యాచ్‌లో 10 వికెట్లు తీసిన అతి చిన్న వయసు బౌలర్‌గా చరిత్ర సృష్టించాడు.

## మరో మూడు ఎడిషన్లు ఇంగ్లాండ్ లోనే..!

ప్రపంచ టెస్టు చాంపియన్షిప్ ఫైనల్ కు ఉన్న క్రేజే వేరు.. ఇప్పటివరకు మూడు సార్లు ఈ టోర్నీ ఫైనల్ ను ఇంగ్లాండ్ నిర్వహించిన సంగతి తెలిసిందే. 2021లో సౌతాంప్టన్ లో ఇండియాపై న్యూజిలాండ్, 2023లో ద ఓవల్లో ఇండియాపై ఆస్ట్రేలియా గెలవగా, 2025లో లార్డ్స్ లో జరిగిన ఫైనల్లో ఆసీస్ పై సౌతాఫ్రికా గెలిచిన సంగతి తెలిసిందే. అయితే 2027-31 మధ్య జరిగే మూడు ఫైనల్స్ ను కూడా ఇంగ్లాండ్ లోనే నిర్వహించేందుకు ఐసీసీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీంతో ఇప్పటికే మూడుసార్లు ఈ ఫైనల్స్ ను నిర్వహించిన ఇంగ్లాండ్ కి..మరో మూడుసార్లు నిర్వహించేందుకు బంపర్ ఆఫర్ వచ్చినట్లయ్యింది. మరోవైపు ఈ ఫైనల్స్ ను నిర్వహించేందుకు భారత్, ఆసీస్ ప్రయత్నించినా, ఐసీసీ మాత్రం ఇంగ్లాండ్ లోనే నిర్వహించేందుకు మొగ్గు చూపింది. ఇందుకు గల కారణాలను విశ్లేషకులు ఏకరువు పెడుతున్నారు.. నిజానికి ఇంగ్లాండ్ లో టెస్టు క్రికెట్ కు అద్భుతమైన క్రేజ్ ఉంది. సూటు బూటు వేసుకుని ఇంగ్లాండ్ అభిమానులు మ్యాచ్ లని వీక్షిస్తారు. ఇక డబ్ల్యూటీసీ ఫైనల్స్ లాంటి మ్యాచ్ లకు అయితే పోటెత్తుతారు. ఇప్పటివరకు జరిగిన మూడు ఫైనల్స్ లో తమ జట్టు తుదిపోరుకు చేరకపోయినా, ఇంగ్లాండ్ ఫ్యాన్స్ వేదికలకు వచ్చి, టెస్టులను ఆస్వాదించారు. దీంతో ప్రతిష్టాత్మకమైన ఈ పోరును ఇక్కడే నిర్వహించాలని ఐసీసీ నిర్వహించింది. ఇటీవలే సింగపూర్ లో జరిగిన ఐసీసీ వార్షిక సమావేశంలో ఈ మేరకు నిర్ణయించగా, తాజాగా దీనిపై ప్రకటన వెలువడింది. నిజానికి ఈ ప్రతిష్టాత్మక ఫైనల్ ని నిర్వహించేందుకు బీసీసీఐ కూడా ఆసక్తి చూపించింది. ఐసీసీ చైర్మన్ గా బోర్డు మాజీ కార్యదర్శి జై షా ఉండటంతో ఈసారి ఇండియాకు అనుకూలంగా నిర్ణయం జరుగుతుందని అంతా అనుకున్నారు. అయితే ఒకవేళ ఇండియా ఫైనల్ కు చేరకపోతే, రెస్పాన్స్ పూర్ గా ఉంటుందని ఐసీసీ భావించి, వెనుకడుగు వేసినట్లు తెలుస్తోంది. అలాగే సరిహద్దు దేశమైన పాకిస్థాన్ తో ఉద్రిక్తతలు ఉండటం వల్ల కూడా ఐసీసీ తాజా నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం.

## విల్ జాక్స్ మెరుపు శతకం



వైటాలిటీ టీ20 బ్లాస్ట్ 2025 లో సర్రే వర్సెస్ ససెక్స్ మధ్య జరిగిన మ్యాచ్‌లో సర్రే బ్యాటర్ విల్ జాక్స్ మెరుపు శతకంతో పాటు రెండు కీలక వికెట్లు పడగొట్టి తన ఆల్ రౌండర్ ప్రతిభను ప్రదర్శించాడు. అతని అద్భుతమైన ప్రదర్శనతో సర్రే జట్టు 7 పరుగుల తేడాతో విజయం సాధించి, సౌత్ గ్రూప్‌లో అగ్రస్థానానికి దూసుకెళ్లింది. ఎడ్జ్ బాస్టన్‌లో జరిగిన ఈ ఉత్కంఠభరిత మ్యాచ్‌లో, సర్రే టాస్ గెలిచి ముందుగా బ్యాటింగ్ ఎంచుకుంది. ఓపెనర్‌గా బరిలోకి దిగిన విల్ జాక్స్ ఆరంభం నుంచే ససెక్స్ బౌలర్లపై విరుచుకుపడ్డాడు. కేవలం 59 బంతుల్లోనే 12 ఫోర్లు, 3 సిక్సర్లతో 100 పరుగులు సాధించి, తన టీ20 కెరీర్‌లో ఐదో శతకాన్ని నమోదు చేసుకున్నాడు. అతనితో పాటు జాసన్ రాయ్ 35 పరుగులు, ర్యాన్ పటేల్ 30 పరుగులు చేయడంతో సరే నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 204 పరుగుల భారీ స్కోరును సాధించింది. అనంతరం 205 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించడానికి బరిలోకి దిగిన ససెక్స్‌కు ఓపెనర్లు డేనియల్ హ్యూస్ (75 పరుగులు), టామ్ క్లార్క్ (41 పరుగులు) శుభారంభం అందించారు. అయితే, మిడిల్ ఓవర్లలో సరే బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంతో ససెక్స్ రన్ రేట్ తగ్గింది. కీలక సమయంలో విల్ జాక్స్ బౌలింగ్‌లో 2 వికెట్లు తీసి ససెక్స్‌ను దెబ్బతీశాడు. సామ్ కరణ్ కూడా 4 వికెట్లతో అదరగొట్టాడు. చివరి వరకు పోరాడినప్పటికీ, ససెక్స్ 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 197 పరుగులు మాత్రమే చేయగలిగింది. ఈ విజయం సర్రే జట్టుకు చాలా ముఖ్యమైనది. ఈ మ్యాచ్‌తో సర్రే ఇప్పుడు 2025లో 504 పరుగులతో 50.40 సగటు, 164.70 స్ట్రైక్ రేట్‌తో అత్యంత ప్రభావవంతమైన బ్యాటర్‌గా నిలిచాడు. అంతేకాకుండా, అతని చివరి ఐదు మ్యాచ్‌లలో స్కోర్లు 100, 52, 57, 31, 57 గా నమోదు కావడం అతని అద్భుతమైన ఫామ్‌కు నిదర్శనం. విల్ జాక్స్ ఈ సీజన్‌లో ప్రదర్శిస్తున్న ఈ ఆల్ రౌండర్ ప్రదర్శన, రాబోయే ఐపీఎల్ 2026 వేలంలో అతనికి మంచి ధర పలకడానికి దోహదపడుతుందని క్రీడా విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. సర్రే జట్టు ఈ విజయం ద్వారా సౌత్ గ్రూప్‌లో 11 విజయాలు, కేవలం 3 ఓటములతో అగ్రస్థానానికి చేరుకొని నాకౌట్ దశకు చేరుకుంది. విల్ జాక్స్ ప్రదర్శన అభిమానులను ఎంతగానో ఆకట్టుకుంది.

## అన్షుల్ కాంబోజ్‌కి టెస్టు జట్టులోకి పిలుపు?



**ఇంగ్లాండ్ పర్యటనలో భారత్ కు ఎదురు దెబ్బ తగిలింది. బ్యాటింగ్ ఆల్ రౌండర్, తెలుగు కుర్రాడు నితీశ్ రెడ్డి గాయం కారణంగా మిగతా టెస్టులకు దూరమైనట్లు తెలుస్తోంది. అతని గాయానికి కారణం తెలియక పోయినప్పటికీ, మిగతా రెండు టెస్టులకు దూరమైనట్లు మాత్రం తెలుస్తోంది. ఈనెల 23 నుంచి ఇంగ్లాండ్, ఇండియా జట్ల మధ్య నాలుగో టెస్టు మాంచెస్టర్ లోని ఓల్డ్ ట్రాఫోర్డు వేదికగా జరుగుతుంది.**

ఇప్పటికే ఐదు టెస్టుల సిరీస్ లో రెండు మ్యాచ్ లు ఓడి 1-2తో వెనుకంజలో ఉన్న భారత్, ఈ మ్యాచ్ గెలిచి, సిరీస్ సమం చేయాలని భావిస్తోంది. అయితే ఇప్పుడు నితీశ్ దూరం కావడం ప్రతికూలంగా మారింది. తాజాగా మాంచెస్టర్ కు చేరుకున్న భారత్ కు వర్షం స్వాగతం పలికింది. దీంతో ఇండోర్ సెషన్ లోనే టీమిండియా ప్లేయర్లు ప్రాక్టీస్ కొనసాగించారు. ఇది ఆప్షన్ ట్రైనింగ్ సెషన్ కావడంతో కొంతమంది ఈ సెషన్ ను స్కిప్ చేశారు. వారిలో కెప్టెన్ శుభమాన్ గిల్, కేఎల్ రాహుల్, జస్ ప్రీత్ బుమ్రా, రిషభ్ పంత్, నితీశ్ రెడ్డి, వాషింగ్టన్ సుందర్ తదితర ప్లేయర్లు ఉన్నారు.ఇప్పటికే గాయాలతో వర్క్ లోడ్ మేనేజ్మెంట్ కారణంగా నాలుగో టెస్టులో బుమ్రా ఆడతాడో లేదో అన్న సందిగ్ధత నెలకొంది. దీనికి తోడు నితీశ్ గాయం కూడా టీమ్ మేనేజ్మెంట్ ను కలవరపెడుతోంది. తను జట్టులో నికార్సైన బ్యాటింగ్ ఆల్ రౌండర్ కావడం విశేషం. సీమ్ బౌలింగ్ తో మూడవ టెస్టులో కాస్త సత్తా చాటాడు. కీలకమైన మూడు వికెట్లు తీశాడు. అటు బ్యాటింగ్ లోనూ ఫర్వాలేదనిపించాడు. తను ఈ పరిస్థితుల్లో దూరం కావడం జట్టు ప్రణాళికలను దెబ్బ తీస్తుందని విశ్లేషకులు పేర్కొంటున్నారు. మరోవైపు లెఫ్టార్మ్ పేసర్ అర్షదీప్ సింగ్ కూడా గాయం కారణంగా సిరీస్ కు దూరమైనట్లు తెలుస్తోంది. ప్రాక్టీస్ సెషన్ లో బంతిని ఆపుతుండగా, బౌలింగ్ చేసే ఎడమ చేతికి గాయమైనట్లు తెలుస్తోంది. గాయం తీవ్రత దృష్ట్యా అతడిని పక్కన పెట్టాలని టీమ్ మేనేజ్మెంట్ భావిస్తోంది. అతని స్థానంలో మరో ఆల్ రౌండర్ అన్షుల్ కాంబోజ్ ను టీమ్ లోకి ఎంపిక చేశారు. దేశవాళీల్లో అదరగొట్టిన అన్షుల్ అన్నీ అనుకున్నట్లు జరిగితే నాలుగో టెస్టులో అరంగేట్రం చేసే అవకాశముంది. ఇప్పటికే భారత్ ఏ తరపున ఇంగ్లాండ్ లయన్ పై ఐదు వికెట్లు తీసి, ఒక అర్ధ సెంచరీని కూడా సాధించాడు. వికెట్ టేకింగ్ తోపాటు లోయర్ ఆర్డర్ లో పరుగులు సాధించగల సత్తా అతని సొంతం. ఐపీఎల్లో చెన్నై సూపర్ కింగ్స్ తరపున కూడా ఆడి , ఆకట్టుకున్నాడు. ఫస్ట్ క్లాస్ క్రికెట్లో 24 మ్యాచ్ లు ఆడిన కాంబోజ్.. 79 వికెట్లు తీశాడు.

## పాకిస్తాన్‌తో ఆడేందుకు భారత ఆటగాళ్లు నిరాకరణ

భారత్, పాకిస్తాన్ మధ్య నేడు జరగాల్సిన మ్యాచ్ రద్దు అయింది. వరల్డ్ ఛాంపియన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్ 2025 నిర్వాహకులు అధికారిక ప్రకటన విడుదల చేశారు. పాకిస్తాన్‌తో మ్యాచ్ ఆడటానికి భారత ఆటగాళ్లు నిరాకరించడంతో, తప్పనిసరి పరిస్థితుల్లో %ఔజూ% ఈ నిర్ణయం తీసుకుందని ప్రకటనలో పేర్కొన్నారు. యువరాజ్ సింగ్ సారథ్యంలోని ఇండియా ఛాంపియన్స్ తదుపరి మ్యాచ్ జూలై 22న దక్షిణాఫ్రికాతో జరగనుంది.అభిమానుల మనోభావాలను దెబ్బతీసినందుకు భారత ఆటగాళ్లకు, అభిమానులకువరల్డ్ ఛాంపియన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్ నిర్వాకులు క్షమాపణలు కోరారు. తాము కేవలం అభిమానులకు మంచి మ్యాచ్ చూపించాలనుకున్నామని ఓ ప్రకటనలో వారు పేర్కొన్నారు. "వరల్డ్ ఛాంపియన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్ ఎల్లప్పుడూ క్రికెట్‌ను గౌరవించింది, ఆటను ప్రేమిస్తుంది. మా ఏకైక లక్ష్యం క్రికెట్ అభిమానులకు కొన్ని మంచి, ఆనందకరమైన క్షణాలు అందించడం. ఈ సంవత్సరం పాకిస్తాన్ హాకీ జట్టు భారత్‌కు వస్తోందని విన్నాము. ఇటీవల భారత్, పాకిస్తాన్ మధ్య వాలీబాల్, కొన్ని ఇతర గేమ్స్ తర్వాత, ప్రపంచవ్యాప్తంగా ఉన్న క్రికెట్ ప్రేమికుల కోసం మంచి జ్ఞాపకాలను అందించడానికి %ఔజూ%లో కూడా ఈ మ్యాచ్‌ని షెడ్యూల్ చేశాం " అని పేర్కొంది. డబ్ల్యూసీఎల్ నిర్వాహకులు మాట్లాడుతూ, "భారత్, పాకిస్తాన్ మ్యాచ్ అంటే ఎంతో ఉత్కంఠ నెలకొంటుంది. కానీ ఈ మ్యాచ్ రద్దు కావడం చాలా మంది మనోభావాలను దెబ్బతీసి ఉండవచ్చు. దేశానికి ఎంతో పేరు తెచ్చిన భారత క్రికెట్ దిగ్గజాలకు తెలియకుండానే మేం వారికి అసౌకర్యం కలిగించాము. మేము బ్రాండ్‌లను కూడా ప్రభావితం చేశాం. భారత్ ఆటగాళ్లు పాక్ తో ఆడేందుకు నిరాకరించిన కారణంగా, మేము భారత్-పాకిస్తాన్ మ్యాచ్‌ను రద్దు చేయాలని నిర్ణయించుకున్నాము. మాజీ క్రికెటర్ల మనోభావాలను దెబ్బతీసినందుకు మరోసారి క్షమాపణలు కోరుతున్నాం. మేము కేవలం అభిమానుల కోసం కొన్ని ఆనందకరమైన క్షణాలు ఇవ్వాలని మాత్రమే భావించాం. క్రికెట్ ప్రేమికులు ఈ విషయాన్ని అర్థం చేసుకుంటారని ఆశిస్తున్నాము."



### భారత్ ఛాంపియన్స్ జట్టు

యువరాజ్ సింగ్ (కెప్టెన్), సురేష్ రైనా, గుర్కీరత్ సింగ్, ఇర్ఫాన్ పఠాన్, శిఖర్ ధావన్, స్టువర్ట్ బిన్నీ, రాబిన్ ఊతప్ప (వికెట్ కీపర్), అంబటి రాయుడు (వికెట్ కీపర్), యూసుఫ్ పఠాన్, అభిమన్యు మిథున్, పీయూష్ చావ్లా, హర్భజన్ సింగ్, పవన్ నెగి, వరుణ్ ఆరోన్, సిద్ధార్థ్ కౌల్, వినయ్ కుమార్.



## చిత్రపురి కాలనీ ప్రెసిడెంట్ వల్లభనేని అనిల్ ఆధ్వర్యంలో చిత్రపురి బోనాలు

హైదరాబాద్ చిత్రపురి కాలనీలో వల్లభనేని అనిల్ కుమార్ గారి ఆధ్వర్యంలో బోనాలు పండుగ సందర్భంగా శ్రీశ్రీశ్రీ కనకదుర్గ అమ్మవారిని హరిహర వీరమల్లు చిత్ర నటి నిధి అగర్వాల్ దర్శించుకోవడం జరిగింది. ఆ చిత్రం ఘన విజయం సాధించాలని కోరుకుంటూ అమ్మవారి ఆశీస్సులను తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్టిఐ కమిషనర్ దంపతులు సృజన పివి శ్రీనివాస్ గారు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. అలాగే ఫిలిం ఛాంబర్ పెద్దలు భరత భూషణ్ గారు, దామోదర్ ప్రసాద్ గారు, ప్రసన్నకుమార్ గారు, సి కళ్యాణ్ గారు, భరద్వాజ్ గారు, శంకర్ గారు, తదితర ప్రముఖ రాజకీయ నాయకులు, సినీ ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. వల్లభనేని హైమాంజలి అనిల్ కుమార్ దంపతులు చిత్రపురి కష్టాలు తొలగి ప్రజలంతా ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని అమ్మవారిని కోరుకున్నారు. అలాగే పెద్దలు వేణు, అలహరి, సురేష్, లలిత తదితరులు పాల్గొని బోనాల ఏర్పాట్లు, ఫలహార బండి ఊరేగింపును ఎంతో ఘనంగా జరిపిస్తూ అంబరాన్ని తాకేలా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

## " తెలీదు, గుర్తులేదు, మర్చిపోయా నుండి నాన్న నీకు ప్రేమతో అనే సాంగ్ విడుదల

నివాస్, అమిత శ్రీ జంటగా నటిస్తున్న సినిమా "తెలియదు, గుర్తులేదు, మర్చిపోయా". ఈ చిత్రంలో ఇతర కీలక పాత్రల్లో 30 ఇయర్స్ పృథ్వీ, వినోద్ కుమార్, రఘు బాబు, భరద్వాజ్, ఖయ్యూం నటిస్తున్నారు. తెలియదు, గుర్తులేదు, మర్చిపోయా చిత్రాన్ని చెన్నా క్రియేషన్స్ బ్యానర్ పై శరత్ చెన్నా నిర్మిస్తున్నారు. ఫుల్ లెంగ్త్ కామెడీ ఎంటర్ టైనర్ గా దర్శకుడు వెంకటేష్ వీరవరపు రూపొందిస్తున్నారు. ఈ రోజు ఈ చిత్రంలోని నాన్న నీకు ప్రేమతో అనే సాంగ్ ను చిత్ర యూనిట్ రిలీజ్ చేసింది.

దర్శకుడు వెంకటేశ్ వీరవరపు మాట్లాడుతూ – తెలియదు, గుర్తులేదు, మర్చిపోయా సినిమా ఫుల్ లెంగ్త్ కామెడీ ఎంటర్ టైనర్. ఈ చిత్రంలో పాటలు అందర్నీ ఆకట్టుకుంటాయి. ఈరోజు ముఖ్యంగా మా సంగీత దర్శకులు అజయ్ పట్నాయక్ నటించిన"



నాన్న నీకు ప్రేమతో" అనే పాటను రిలీజ్ చేయడం జరిగింది. ప్రస్తుతం పోస్ట్ పోస్టులు పనులన్నీ జరుగుతున్నాయి. త్వరలో ఈ చిత్రాన్ని రిలీజ్ చేయడానికి సలహాలు చేస్తున్నాం. అన్నారు

నిర్మాత శరత్ బాబు మాట్లాడుతూ – తెలియదు, గుర్తులేదు, మర్చిపోయా సినిమా పేరులో గుర్తులేదు ఉంది గానీ సినిమా మాత్రం ఎప్పటికీ గుర్తుండిపోయేలా ఉంటుంది. మా మూవీకి సపోర్ట్ గా నిలుస్తున్న పృథ్వీ గారికి థ్యాంక్స్. అలాగే యంగ్ అండ్ ఎనర్జిటిక్ టీమ్ తో సినిమా నిర్మిస్తున్నాం. ఫస్ట్ చిత్రంతోనే ఒక సక్సెస్ ఫుల్ ప్రాజెక్ట్ చేస్తామని నమ్మకంతో ఉన్నాం. అన్నారు.

# మహావతార్ నరసింహ లార్జర్ దెన్ లైఫ్ విజువల్ వండర్

### అద్భుతమైన ఎంటర్టైన్మెంట్ వాల్యూ వున్న సినిమా. తప్పకుండా అందరినీ అలరిస్తుంది: డైరెక్టర్ అశ్విన్ కుమార్

హోంబాలే ఫిల్మ్స్ సమర్పణలో క్లీమ్ ప్రొడక్షన్స్ మహావతార్ నరసింహ విజువల్ వండర్, శక్తివంతమైన కథనంతో ఒక ప్రత్యేకమైన సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ ఇవ్వబోతోంది. మహావతార్ నర్సింహకు అశ్విన్ కుమార్ దర్శకత్వం వహించారు. క్లీమ్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై హోంబలే ఫిల్మ్స్ సమర్పణలో శిల్పా ధావన్, కుశాల్ దేశాయ్ చైతన్య దేశాయ్ నిర్మించారు. ఈ విజనరీ యానిమేటెడ్ ఫ్రాంచైజీ విష్ణువు దశ అవతారాల పురాణ గాథను జీవం పోస్తుంది.

అత్యాధునిక యానిమేషన్, భారతీయ పురాణాల బెస్ట్ కంటెంట్‌లో ఇంతకు ముందు ఎన్నడూ చూడని సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ ఇవ్వబోతోంది. ఇప్పటికే విడుదలైన మహావతార్ నరసింహ ట్రైలర్ కి అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. ఈ చిత్రం గీతా ఫిల్మ్ డిస్ట్రిబ్యూషన్ ద్వారా జూలై 25న ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో గ్రాండ్ గా రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా దర్శకుడు అశ్విన్ కుమార్ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.

**మహావతార్ నరసింహ ఐడియా గురించి చెప్పండి?**

–మహావతార్ సినిమాటిక్ యూనివర్స్ లో వస్తున్న ఫస్ట్ మూవీ మహావతార్ నరసింహ. శ్రీమహావిష్ణువు దశావతారాలన్నీ లార్జర్ దెన్ లైఫ్, బిగ్ కాన్వాస్ లో ప్రజెంట్ చేయాలని ఆలోచనతో మహావతార్ యూనివర్స్ మొదలైంది.

– యానిమేషన్ లోనే ఈ సినిమాని నిర్మించాలని ఆలోచన మొదటి నుంచి ఉంది. శ్రీమహావిష్ణువు కథని చెప్పాలంటే యానిమేషన్ అనేది ఒక బెస్ట్ మీడియం. కొన్ని సార్లు నటులు దేవుని పాత్రలు చేసేటప్పుడు చాలా చాలెంజింగ్ గా ఉంటుంది. అప్పటివరకు చేసిన సినిమాల ఇమేజ్ ఈ క్యారెక్టర్ మీద పడుతుంది. అందుకే ఎపిక్ కథల్ని చెప్పడానికి యానిమేషన్ బెస్ట్ మీడియం అని భావించాం.

**నరసింహ అవతారాన్నే ముందుగా తీసుకు రావడానికి కారణం?**

–ప్రతి అవతారానికి ఒక విశిష్టత ఉంది. నరసింహ అవతారం నేటి సమాజానికి ముఖ్యంగా యువతకి చాలా అవసరం. నరసింహ స్వామి రక్షకుడు. ప్రజెంట్ సిచువేషన్ కి నరసింహ స్వామి అవతారం ప్రేక్షకుల్లో ఒక కొత్త ఉత్తేజ ఉత్తేజాన్ని నింపుతుందని భావిస్తున్నాము.

**ఇలాంటి మైథాలజీ కథ చెప్పాలనే స్ఫూర్తి గురించి?**

ఇది మైథాలజీ కాదు.. ఇది మన చరిత్ర. ప్రతి జనరేషన్ కి మన చరిత్రని చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ముఖ్యంగా పిల్లలకి, ఈ జనరేషన్ యువతకి మన చరిత్ర తెలియజేయాలి.

–ఈ సినిమా చేస్తున్నప్పుడు మేము అహోబిలం వెళ్ళాము. స్వామివారి ఆశీర్వాదము ఈ సినిమాపై ఉంది. ఈ కథని మేము శాస్త్రాల నుంచే తీసుకున్నాము.

**హోంబాలే ఫిల్మ్స్ గురించి?**

–హోంబాలే ఫిల్మ్స్ తో కలిసి ఈ ప్రాజెక్టు చేయడం మాకు చాలా ఆనందాన్నిచ్చింది. ఇలాంటి లార్జెర్దన్ లైఫ్ సినిమాలకు వారి భాగస్వామ్యం మాకు ఎంతగానో ఉపయోగపడింది. వారు ప్రతి విషయంలో మాకు సపోర్ట్ చేశారు. వారికి సినిమా చాలా నచ్చింది. మమ్మల్ని ఎంతో అద్భుతంగా గైడ్ చేశారు.

**మ్యూజిక్ గురించి?**

–శ్యామ్ సియస్ అద్భుతమైన మ్యూజిక్ ని కంపోజ్ చేశారు. ఇంటర్నేషనల్ స్థాయిల్లో ఆర్కెస్ట్రా కంపోజ్ చేశారు. చాలా అద్భుతమైన మ్యూజిషియన్స్ ఈ సినిమాకి పనిచేశారు. పవర్ఫుల్ డివైన్ ఫుల్ మ్యూజిక్ ని క్రియేట్ చేశారు. సినిమా చూస్తున్నప్పుడు మ్యూజిక్ ఒక అద్భుతమైన అనుభూతిని ఇస్తుంది.

**ఈ సినిమాల్లో విజువల్స్ ఎలా ఉండబోతున్నాయి?**

–ఇప్పటివరకు ఎప్పుడూ ఎక్స్పీరియన్స్ చేయని విజువల్స్ బిగ్ స్క్రీన్ మీద చూడబోతున్నారు. వార్ సీక్వెన్స్ లన్నీ చాలా అద్భుతంగా ఉంటాయి. సరి కొత్త అనుభూతిని పంచుతాయి. చాలా హై స్కేల్ లో తీసిన సినిమా ఇది. విజువల్ వండర్.

–ఈ సినిమాలో ఎంటర్టైన్మెంట్ వాల్యూ ఉంది. పైసా వసూల్ మూవీ. అలాగే ఒక చరిత్ర, సాంస్కృతి, ధర్మాన్ని కూడా అద్భుతంగా చూపించే సినిమా ఇది

**గీత ఆర్ట్స్ తెలుగు రాష్ట్రాల్లో రిలీజ్ చేయడం ఎలా అనిపిస్తుంది ?**


–గీతా ఆర్ట్స్ కి వండర్ఫుల్ లెగసి ఉంది. వారు మా సినిమాని తెలుగు రాష్ట్రాల్లో రిలీజ్ చేయడం చాలా ఆనందంగా ఉంది. తప్పకుండా మా అందరి మీద ఆ నరసింహ స్వామి ఆశీస్సులు ఉంటాయని భావిస్తున్నాము.

**ఒకవేళ ఈ ప్రాజెక్టుని ఎవరైనా ఒక హీరోతో చేసి ఉంటే ఎవరిని ఎన్నుకునేవారు ?**

– హిరణ్య కశ్యప పాత్ర కోసం రానా గారు లేదా విజయ్ సేతుపతి గారు. నరసింహ పాత్ర మాత్రం యానిమేట్ చేయాల్సిందే.

**నెక్స్ట్ ప్రాజెక్ట్?**

–మహావతార్ పరశురాం ప్రీ ప్రొడక్షన్ లో ఉంది. అది కూడా చాలా పెద్ద స్కేల్ లో ఉంటుంది.





## హిందీలో "సామ్రాజ్య" టైటిల్ తో ఈ నెల 31న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు వస్తున్న విజయ్ దేవరకొండ "కింగ్డమ్" సినిమా

విజయ్ దేవరకొండ హీరోగా నటిస్తున్న "కింగ్డమ్" సినిమా ఈ నెల 31న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఈ మూవీ హిందీలో "సామ్రాజ్య" టైటిల్ తో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. మేకర్స్ ఈరోజు కింగ్డమ్ మూవీ హిందీ టైటిల్ అనౌన్స్ చేశారు. సామ్రాజ్య టైటిల్ ఇన్ స్టంట్ గా సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

"కింగ్డమ్" చిత్రాన్ని శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్ టైన్ మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్స్ పై నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. టాలెంటెడ్ డైరెక్టర్ గౌతమ్ తిన్ననూరి స్పై యాక్షన్ థ్రిల్లర్ మూవీగా రూపొందిస్తున్నారు. భాగ్యశ్రీ భోర్సే హీరోయిన్ గా నటిస్తోంది. అనిరుధ్ సంగీతాన్ని అందిస్తున్నారు.

## లెజెండరీ జానపద గాయని గరివిడి లక్ష్మిగా అదరగొట్టిన ఆనంది- మైమరిపించే గ్లింప్స్ రిలీజ్ చేసిన పీపుల్ మీడియా ఫ్యాక్టరీ

భారీ స్థాయి సినిమాలతో అలరించే పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌కి చెందిన లెజెండరీ జానపద గాయని గరివిడి లక్ష్మి కథని ప్రేక్షకులు ముందుకు తీసుకొస్తుంది. గరివిడి లక్ష్మి పాత్రలో ఆనందీ మెరుస్తోంది. గౌరి నాయుడు జమ్ము ఈ సినిమాకి దర్శకత్వం వహిస్తున్నారు. బుర్రకథలు చెప్పడమే కాదు, ఓ ఉద్యమంగా మార్చిన లక్ష్మి జీవితాన్ని ఈ సినిమా చూపించబోతోంది.



టీజీ విశ్వ ప్రసాద్, కృతి ప్రసాద్ నిర్మిస్తున్న 'గరివిడి లక్ష్మి' ఓ పాటతో వేలాది హృదయాల్లో నిలిచిపోయిన లెజెండరీ జానపద గాయని జీవితాన్ని రిక్రియేట్ చేస్తోంది. తాజాగా విడుదలైన గ్లింప్స్ వింటేజ్ వైబ్ తో అదిరిపోయింది. ఊరి స్టేజీలు, జనం కేరింతలు, ఫోక్ ఐకాన్ గా నిలిచిన గరివిడి లక్ష్మి ఎంట్రీతో గ్లింప్స్ నెక్స్ట్ లెవల్ కి వెళ్ళింది. లక్ష్మిగా ఆనందీ పెర్ఫార్మెన్స్ అద్భుతంగా వుంది. 15 ఏళ్లలో 10,000 స్టేజీలను తాకిన గాయనీ జీవితాన్ని రిక్రియేట్ చేసింది. ఆమె పాటలు వింటూ ఎదిగిన 90స్ తరం మళ్లీ అలానే ఫీల్ అవుతుంది. ఆడియో క్యాసెట్లు హాట్ కేకుల్లా అమ్ముడైపోయిన రోజులను గుర్తు చేస్తుంది.చరణ్ అర్జున్ అందించిన నేపథ్య సంగీతం ఆ విజువల్స్‌ని మరింత ఎలివేట్ చేసింది. పాటలు, సంగీతం, ఆర్ట్– ఇవన్నీ కలిసి ఈ గ్లింప్స్‌ని అద్భుతంగా మార్చాయి. 'గరివిడి లక్ష్మి' మన ఊరి పాటలు, అనుభూతులు, మన మూలాల నుంచి వచ్చే ఆత్మగౌరవానికి సెల్యూట్ లాంటి సినిమా. ఈ సినిమా సినిమాటోగ్రఫీని జె. ఆదిత్య. ప్రస్తుతం సినిమా షూటింగ్ జోరుగా జరుగుతోంది.

## బాధితులకు భరోసా కల్పించి తలసేమియా రన్‌ను విజయవంతం చేసిన అందరికీ ధన్యవాదాలు

### ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ శ్రీమతి నారా భువనేశ్వరి

ఎన్‌టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విశాఖపట్నం ఆర్కే బీచ్‌రోడ్డులో తలసేమియాపై అవగాహన కోసం రన్ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సతీమణి, ఎన్‌టీఆర్ ట్రస్ట్ మ్యానేజింగ్ ట్రస్టీ శ్రీమతి నారా భువనేశ్వరి ప్రారంభించారు. ఒలింపిక్ పతాక విజేత కరణం మల్లేశ్వరి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. సంగీత దర్శకుడు ఎస్‌ఎస్ తమన్, హోం మంత్రి అనిత, ఎన్టీఆర్ ట్రస్ట్ సీఈఓ కే రాజేంద్రకుమార్ తదితర ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. భారీ సంఖ్యలో నగర వాసులు ఉత్సాహంగా పాల్గొని ఈ రన్ ని విజయవంతం చేశారు. అనంతరం రన్ విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ క్రీడాకారులని సత్కరించారు. అనంతరం గ్రాండ్ మ్యూజికల్ నైట్ నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎన్‌టీఆర్ ట్రస్ట్ మ్యానేజింగ్ ట్రస్టీ శ్రీమతి నారా భువనేశ్వరి మాట్లాడుతూ..



తలసేమియా రన్ లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి పేరుపేరునా నా హృదయపూర్వక నమస్కారాలు. ఒలింపిక్ పతాక విజేత కరణం మల్లేశ్వరి గారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రావడం చాలా ఆనందంగా ఉంది. తలసేమియా గురించి ప్రజలకి అవగాహన కల్పించడం కోసం ఈ రన్ అని వారికి చెప్పినప్పుడు వెంటనే కార్యక్రమానికి రావడానికి ఒప్పుకున్నారు. వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ట్రస్టు మీటింగ్ కి వెళ్ళేటప్పుడు అక్కడ చాలామంది అమ్మలు చిన్నపిల్లల్ని పట్టుకుని ఎదురుచూసేవారు. ఎందుకు ఇక్కడ ఉన్నారని అడిగినప్పుడు మాకు బ్లడ్ అవసరం మీరేమైనా సమకూర్చగలరా, తల సేమియాకు సంబంధించి మందులు ఇవ్వగలరా అని కోరారు. ఆ చిన్న పిల్లల్ని చూసినప్పటి నుంచి తలసేమియా గురించి ప్రయాణం మొదలైంది. ఈ ప్రయాణంలో మొదటి భాగంగా విజయవాడలో మ్యూజికల్ నైట్ నిర్వహించాము. తమన్ గారిని వెళ్లి కలిసినప్పుడు తలసేమియా పిల్లల కోసం నేను ఏమీ తీసుకోకుండా ఉచితంగా మీ ట్రస్ట్ కి వర్క్ చేస్తానని చెప్పారు. ఈ సందర్భంగా తమన్ గారికి హృదయపూర్వక ధన్యవాదాలు. ఇలాంటి దాతలు మా ట్రస్ట్ ను నమ్మి మరిన్ని మంచి కార్యక్రమాలు చేయడానికి ప్రోత్సహిస్తున్నారు. ఎన్టీఆర్ ట్రస్ట్ మానవసేవే మాధవ సేవ అని నమ్ముతోంది. మేము ఎన్నో సేవా కార్యక్రమాల్ని ప్రజల కోసం చేస్తున్నాం. మా ట్రస్ట్ ద్వారా ఇప్పటివరకు ఎనిమిది లక్షల మందికి పైగా అవసరమైన వారికి రక్తాన్ని అందించడం జరిగింది.

## ఓ పోరాట వీరుడి నేపథ్యంతో కథ అల్లాం: నిర్మాత ఎఎం రత్నం

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అభిమానులతో పాటు సినీ ప్రియులంతా ఎంతగానో ఎదురుచూస్తున్న చిత్రం 'హరి హర వీరమల్లు'. ధర్మం కోసం పోరాడే యోధుడి పాత్రలో పవన్ కళ్యాణ్ కనువిందు చేయనున్నారు. ప్రముఖ నిర్మాత ఎ.ఎం. రత్నం సమర్పణలో మెగా సూర్య ప్రొడక్షన్ పతాకంపై ఎ. దయాకర్ రావు భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్న ఈ పీరియాడికల్ డ్రామాకు ఎ.ఎం. జ్యోతి కృష్ణ, క్రిష్ జాగర్లమూడి దర్శకులు. నిధి అగర్వాల్, బాబీ డియోల్ ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. జూలై 24న విడుదల కానున్న 'హరి హర వీరమల్లు' సినిమాపై అంచనాలు భారీగా ఉన్నాయి. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలకు, పాటలకు విశేష స్పందన లభించింది. ముఖ్యంగా ఇటీవల విడుదలైన ట్రైలర్‌తో సినిమాపై అంచనాలు రెట్టింపు అయ్యాయి. ఆ ఉత్సాహంతో ప్రచార కార్యక్రమాల్లో చిత్ర బృందం జోరు పెంచింది.జూలై 21న హైదరాబాద్ లోని శిల్పకళా వేదికలో ప్రీ రిలీజ్ వేడుక నిర్వహించబోతున్నారు. అలాగే తాజాగా పాత్రికేయులతో ముచ్చటించిన లెజండరీ నిర్మాత ఎ.ఎం. రత్నం.. సినిమాకి సంబంధించిన పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. 17వ శతాబ్దం నేపథ్యంలో జరిగే కథ ఇది. బయట ప్రచారం జరుగుతున్నట్టుగా ఇది నిజ జీవిత కథ కాదు. ఓ కల్పిత పాత్రను తీసుకొని, దాని చుట్టూ కథ అల్లుకోవడం జరిగింది. హరి హర వీరమల్లు పేరు పెట్టడానికి కారణం



ఏంటంటే.. హరి హర అంటే విష్ణువు, శివుడు కలయిక. అలాగే వీరుడిని సూచించేలా వీరమల్లు అని పెట్టాము. నేను 'భారతీయుడు' సహా ఎన్నో భారీ చిత్రాలను నిర్మించాను. అయితే నా సినీ జీవితంలో ఇంత సుదీర్ఘ ప్రయాణం చేసిన సినిమా ఇదే. దానికి ఎన్నో కారణాలు ఉన్నాయి. అయితే ఇది పవన్ కళ్యాణ్ గారు డేట్స్ ఇచ్చినంత మాత్రాన వెంటనే పూర్తి చేయగలిగే సాధారణ చిత్రం కాదు. అత్యంత భారీ చిత్రం. సెట్స్, గ్రాఫిక్స్‌తో ముడిపడిన చారిత్రక కథ. అందుకే ఆలస్యమైంది. నేను నిర్మించిన సినిమాల్లో 90 శాతానికి పైగా విజయం సాధించాయి. ఆ అనుభవంతో చెప్తున్నాను.. హరి హర వీరమల్లు ఘన విజయం సాధిస్తుందనే నమ్మకం ఉందన్నారు. నేను రూపొందించిన ఎక్కువ శాతం సినిమాలు అలాగే ఉంటాయి. జూలై 24 తెల్లవారుజాము నుంచి షోలు వేయాలని మేము భావించాము. కానీ అభిమానులు ముందురోజు రాత్రి నుంచే షోలు వేయాలని కోరుతున్నారు. వారి కోరిక మేరకు జూలై 23 రాత్రి నుంచి షోలు వేసే ఆలోచనలో ఉన్నాము. ఖుషి, బంగారం తర్వాత పవన్ కళ్యాణ్ గారితో చేసిన మూడో చిత్రమిది. పవన్ కళ్యాణ్ గారు జాతీయ నాయకుడిగా ఎదిగారు. ఆయన సినిమా వస్తుందంటే దేశవ్యాప్తంగా దృష్టి ఉంటుంది. అందుకే మేము బాధ్యతగా భావించి, మరింత శ్రద్ధగా సినిమాని రూపొందించాము. పవన్ కళ్యాణ్ గారి గౌరవానికి తగ్గట్టుగా సినిమా ఉంటుంది. అలాగే పవన్ గారి అభిమానులతో పాటు, దేశవ్యాప్తంగా ఉన్న ప్రేక్షకులను.. ఈ సినిమా మెప్పిస్తుందనే నమ్మకం ఉంది.మా అబ్బాయి అని చెప్పడం కాదు కానీ, జ్యోతికృష్ణ దర్శకత్వ ప్రతిభ చూసి ఆశ్చర్యపోయాను. మేమందరం చూడని ఓ కొత్త కోణంలో ఈ కథని చూశాడు. మన చరిత్రను ముడిపెడుతూ ఈ తరానికి చేరువయ్యేలా.. ఇండియన్ జోన్స్ తరహాలో సినిమాని గొప్పగా మలిచాడు. సాంకేతికంగా కూడా ఎంతో ఉన్నతంగా ఆలోచించాడు. జ్యోతికృష్ణ పనితీరు చూసి పవన్ కళ్యాణ్ గారు కూడా ప్రశంసించారు.

Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southindiatimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756